PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 155 | విజయవాడ, గురువారం 5 జనవరి 2023 | 6 + 8 పేజీలు వెల : రూ. 5. 50

Vol No | Vijayawada, Thursday 5 January 2023 | Rs

ఫేక్ జాబ్స్‌తో మోసపోతున్న నిరుద్యోగులు

- రాష్ట్రాల్లో నష్టపోయిన 50 వేల మంది
- 2020 తర్వాత పెరిగిన మోసాలు

లోపలి పేజీలో..

బ్రిటన్‌లో కదంతొక్కిన రైల్వే కార్మికులు

- ఉధృతంగా కొనసాగుతున్న సమ్మె
- మంగళవారం నుండి ఐదు రోజుల కార్యాచరణ

లోపలి పేజీలో..

కుప్పం.. ఉద్రిక్తం

సభలు, రోడ్ షోలు నిషేధమంటూ అనుమతి నిరాకరణ

లాఠీ-ఛార్జిలో పలువురికి గాయాలు

- ప్రచార రథాలను లాకున్న పోలీసులు
- హ్యాండ్ మైక్‌తో ఇంటింటికి తిరిగిన చంద్రబాబు

ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి

రోడ్లపై సభలు, రోడ్‌షోలను నిషేధించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు పర్యటనను అడ్డుకుంది. సొంత నియోజకవర్గమైన కుప్పంలో బుధవారం ఆయన పర్యటనకు పోలీసులు అనుమతివ్వలేదు. సభలు పెట్టడానికి, రోడ్‌షో చేయడానికి వీలులేదంటూ ఆయన ప్రచార రథాలనూ స్వాధీనం చేసుకున్నారు. గుడి సమీపంలో ఏర్పాటు చేసిన సభా వేదికనూ తొలగించారు. ఈ చర్యలను అడ్డుకున్న టిడిపి కార్యకర్తలపై లాఠీఛార్జీ చేశారు. పోలీసుల చర్యలను తీవ్రంగా నిరసించిన చంద్రబాబు హ్యాండ్‌మైక్‌తోనే గ్రామంలోని ఇంటింటికి తిరిగారు. ఉదయం నుండి రాత్రి వరకు వరుసగా చోటుచేసుకున్న ఈ సంఘటనలతో కుప్పం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చంద్రబాబు పర్యటనకు వెళ్తున్న టిడిపి కార్యకర్తలను పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. దీనికి నిరసనగా టిడిపి శ్రేణులు ఎక్కడికక్కడ ఆందోళనకు దిగాయి. బుధవారం ఉదయం జిల్లా నలుమూలల నుంచి భారీ ఎత్తున పోలీసులు చంద్రబాబు పర్యటన తలపెట్టిన శాంతిపురం మండలంలో మోహరించారు. అన్ని మార్గాలనూ కట్టడి చేశారు. బాబు ప్రసంగించడానికి వీలుగా తీసుకువస్తున్న ప్రచార రథాన్ని గుడిపల్లి వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం చోటు చేసుకుంది. మధ్యాహ్నం మూడు గంటలకు శాంతిపురం మండలం గడ్డూరు వద్ద పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసి కార్యకర్తలను అడ్డుకున్నారు. ఈ బ్యారికేడ్లను టిడిపి కార్యకర్తలు ఎత్తి పడేశారు. దీంతో, అటుగా వెళ్తున్న ప్రొక్లయినర్‌ను తీసుకొచ్చి అడ్డం పెట్టారు. అడ్డుతీయకపోతే ధ్వంసం చేస్తామని టిడిపి కార్యకర్తలు హెచ్చరించడంతో డ్రైవర్ ప్రొక్లయినర్‌ను అక్కడి నుంచి తీసుకెళ్లిపోయారు. గొల్లపల్లిలోనూ తోపులాట, వాగ్వాదం చేటు చేసుకుంది. పోలీసులు లాఠీఛార్జి చేయడంతో ఐదుగురు టిడిపి కార్యకర్తలకు గాయాలయ్యాయి. గాయపడిన వారిలో శాంతిపురం మండల అధ్యక్షులు విశ్వనాథనాయుడు ఉన్నారు. కుప్పం మండల మహిళా మిగతా 2లో

పోలీసులు అడ్డుకోవడంతో దారిలోనే మీడియాతో మాట్లాడుతున్న చంద్రబాబు

నా నియోజకవర్గంలో తిరగనీయరా...

'నా నియోజకవర్గంలో నన్ను పర్యటించనీయకుండా అడ్డుకుంటారా? ఏ హక్కుతో నన్ను ఆపుతారు? అంటూ చంద్రబాబునాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడో బ్రిటీష్ కాలం నాటి చట్టాలను తీసుకొచ్చి 'ఎమర్జన్సీ' రోజులను గుర్తు చేస్తున్నారని విమర్శించారు. 40 ఏళ్ల రాజకీయ జీవితం ఉన్న తనను నడిరోడ్డుపై నిలబెడతారా? అని ప్రశ్నించారు. తాను ఏడుసార్లు ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచానని, కుప్పం వస్తానని పోలీసులకు ముందే చెప్పానని తెలిపారు. పోలీసులు, ముఖ్యమంత్రి దయాదాక్షిణ్యాలతో సమావేశం పెట్టుకోవాలని నిబంధనలు పెట్టడం దారుణమన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ప్రతిపక్షాల గొంతునొక్కాలని చూస్తున్నారని విమర్శించారు.. టిడిపి కార్యకర్తలపై లాఠీఛార్జిని చంద్రబాబు ఖండించారు.

అడ్డుకోవడం అప్రజాస్వామికం

- సిపిఎం, సిపిఐ ఖండన

లోపలి పేజీలో..

మహా విద్యుత్ ఉద్యోగుల సమ్మె సక్సెస్

- 86 వేల మంది ఆందోళన
- మెస్మా ప్రయోగించినా లెక్కచేయని సిబ్బంది

ముంబయి : విద్యుత్ పంపిణీ వ్యవస్థని ప్రైవేటీకరణ చేయవద్దని కోరుతూ గత కొంతకాలంగా మహారాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కార్మికులు, ఇంజనీర్లు ఆందోళనలు, నిరసనలు చేపడుతున్నారు. అయినా వాటిని లెక్క చేయకుండా ప్రభుత్వం మొండిపట్టుదలతో ప్రైవేటీకరణ దిశగా ముందుకు సాగుతుండడంతో బుధవారం నుండి 72 గంటల సమ్మెకు విద్యుత్ ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు వైఖరితో నిరంకుశ మెస్మా చట్టం-2017ను అమలు చేసినా దాన్ని ఉల్లంఘించి మరీ వేలాది మంది విద్యుత్ ఉద్యోగులు బుధవారం నాటి సమ్మెలో పాల్గొన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ ఉత్పత్తి, ప్రసార, పంపిణీ సంస్థలకు చెందిన సిబ్బంది అందరూ సమ్మె బాట పట్టారు. కాగా, ఈ సమ్మె కార్యాచరణలో పాల్గొన్న మహారాష్ట్ర ఎలక్ట్రిసిటీ వర్కర్లు, ఇంజనీర్లను సిఐటియు అభినందించింది. ఈ మేరకు సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ ఒక ప్రకటన జారీ చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న కక్ష సాధింపు చర్యలను సిఐటియు తీవ్రంగా ఖండించింది. సమ్మె చేస్తున్న కార్మికులకు బాసటగా నిలబడాల్సిందిగా దేశవ్యాప్తంగా గల వివిధ రంగాలకు చెందిన కార్మికులు, ప్రజలను కోరింది. గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఈ చారిత్రక సమ్మెలో మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ కంపెనీలకు చెందిన 86వేల మంది కార్మికులు, ఇంజనీర్లు పాల్గొంటున్నారు. వీరిలో 42 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులే వున్నారు. నవీ ముంబయిలోని భాండూప్ సర్కిల్ విద్యుత్ పంపిణీ మిగతా 2లో

మార్చిలో చలో అసెంబ్లీ

- కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి
- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- సిఐటియు 16వ రాష్ట్ర మహాసభ పిలుపు
- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు, కోశాధికారిగా కెఆర్‌కె మూర్తి

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి

ఎవి నాగేశ్వరరావు

సిహెచ్ నర్సింగరావు

కెఆర్‌కె మూర్తి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని, పార్లమెంట్‌లో సమగ్ర చర్చ లేకుండానే ఆమోదింపజేసుకుందని, ఆ లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించి పటిష్టంగా అమలు చేయాలని, ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని ఆపాలని సిఐటియు 16వ రాష్ట్ర మహాసభ డిమాండ్ చేసింది. ఏప్రిల్ ఐదో తేదీన చలో ఢిల్లీ, మార్చిలో చలో అసెంబ్లీని జయప్రదం చేయాలని తీర్మానించింది. సిఐటియు రాష్ట్ర, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎవి.నాగేశ్వరరావు, సిహెచ్.నర్సింగరావు, కోశాధికారిగా కెఆర్‌కె.మూర్తి ఎన్నికయ్యారు. మూడు రోజులపాటు భీమవరంలో జరిగిన మహాసభ బుధవారం ముగిసింది. మొత్తం 47 తీర్మానాలను ఆమోదించారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లకు పార్లమెంట్‌లో వైసిపి, టిడిపి ఎంపిలు మద్దతు ఇవ్వడం దారుణమని మహాసభ పేర్కొంది. ప్రభుత్వ అనుమతి లేకుండానే కార్మికులను తొలగించే అధికారం యజమానులకు కల్పించడం, పని గంటలు, సెలవులు, ఓవర్ టైం, పని ప్రదేశంలో భద్రత తదితర నిబంధనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఇష్టారాజ్యం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రయివేటు రంగానికి అప్పగించే విధంగా ఇపిఎఫ్, ఇఎస్ఐ, స్కీమ్‌లో ఏకపక్షంగా మార్పులు చేసే అధికారం తగదని మహాసభ పేర్కొంది. కనీస వేతనం నెలకు రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసింది. ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలని, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కేంద్రం తోడ్పడాలని మిగతా 5లో

143 మందితో నూతన కమిటీ ఎన్నిక

మొత్తం 143 మందితో సిఐటియు రాష్ట్ర నూతన కమిటీ ఏర్పాటైంది. 28 మందిని ఆఫీస్ బేరర్స్‌గా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎంఎ.గఫూర్, కె.సుబ్బరావమ్మ, వి.ఉమామహేశ్వరరావు, జి.బేబీరాణి, ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, కె.అజయ్‌కుమార్, జి.ఓబులు, కె.రాజారామ్మోహన్‌రాయ్, కెఎం.శ్రీనివాసు, మాదాల వెంకటేశ్వరరావు, కె.మురళీ, కార్యదర్శులుగా కె.ఉమామహేశ్వరరావు, కె.ధనలక్ష్మి, ఆర్‌వి.నరసింహారావు, ఎం.బాలకాశి, ముజఫర్ మహ్మద్, డిఎన్‌విడి.ప్రసాద్, ఎమ్‌డి.అంజిబాబు, ఆర్‌కెఎస్‌వి.కుమార్, పి.తేజేశ్వరరావు, దయా రమాదేవి, నూర్ మహ్మద్, ఎ.నాగరాజు, జి.కోటేశ్వరరావు ఎన్నికయ్యారు.

అంగన్‌వాడీలు సచివాలయాల పరిధిలోకే

సిబ్బందిపై నిరంతర పర్యవేక్షణ

- ముఖ హాజరు తప్పనిసరి
- త్వరలో ఖాళీల భర్తీ
- సమీక్షలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీ కేంద్రాలను సచివాలయాల పర్యవేక్షణలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాలపై బుధవారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చర్య వల్ల అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడుతుందని, పారదర్శకత వస్తుందని ఆయన అన్నారు. సచివాలయ సిబ్బందిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ముఖ ఆధారిత హాజరు అమలు చేయాలని చెప్పారు. ఎవరెవరు ఏమి చేయాలన్న అంశంపై స్పష్టత ఉండాలని తెలిపారు. విధుల నిర్వహణ, బాధ్యతలపై ఎస్‌ఓపి, రిపోర్టింగ్ స్ట్రక్చర్ పటిష్టంగా ఉండాలని తెలిపారు. ప్రతి విభాగంలోనూ ఫేషియల్ రికగ్నైజేషన్ ఉండాలని, శాఖాధిపతుల నుండే ఇది అమలయితే కిందిస్థాయిలోనూ అందరూ అమలు చేస్తారని పేర్కొన్నారు. ఈ నెలాఖరు నుండి పూర్తిస్థాయిలో అమల్లోకి రావాలని ఆదేశించారు. దీనివల్ల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటారని వివరించారు. ప్రస్తుతం వైర్‌లెస్ ఇంటర్‌నెట్ ఉన్న సచివాలయాలను వైర్ ఆధారిత ఇంటర్నెట్ వ్యవస్థలోకి తీసుకెళ్లాలని తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సిబ్బందికి అవగాహన కల్పించడం ద్వారానే లక్ష్యాలను అందుకుంటారని, దీనిలో దేశంలోనే ఎపి నెంబర్‌వన్‌గా ఉండాలని సూచించారు. సచివాలయాల్లో సాంకేతిక పరికరాల విషయంలో ఎలాంటి లోపమూ ఉండకూదని, నిరంతరం టెక్నాలజీని అప్‌డేట్ చేసుకోవాలని ఆదేశించారు. గ్రామవార్డు సచివాయాల్లో ఏర్పడ్డ ఖాళీలను భర్తీ చేయాలని, గతంలో నియామక ప్రక్రియ పారదర్శకంగా ఉందని, ఈ సారికూడా అలాగే ఉండాలని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ విభాగాల నుండి ఖాళీల వివరాలను సేకరించి పూర్తి వివరాలు సమర్పించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, సిసిఎల్‌ఎ సాయిప్రసాద్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శులు కృష్ణబాబు, హరీష్‌కుమార్ గుప్తా, ముద్దాడ రవిచంద్ర పాల్గొన్నారు.

'ఆధార్'తోనే జీతాలు

- ఆర్‌బిఐకి రాష్ట్రం ప్రతిపాదనలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఇప్పటివరకు నగదు బదిలీ పథకాలకే ఆధార్‌ను అనుసంధానం చేస్తున్న ప్రభుత్వం ఇకనుండి జీతాలు, ఫించన్లు వంటి ప్రభుత్వ చెల్లింపులకు కూడా ఇదే విధానాన్ని అమలు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ఆధార్ పేమెంట్ బ్రిడ్జి సిస్టమ్ (ఎపిబిఎస్)ను వినియోగించడానికి అనుమతి కోరుతూ రిజర్వ్‌బ్యాంకుకు ప్రతిపాదనలు కూడా పంపినట్లు సమాచారం. ప్రస్తుతం ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్న ఇ-కేబేర్ విధానాన్ని ఎపిబిఎస్‌ను అనుసంధానం చేయడం ద్వారా భవిష్యత్‌లో చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. ఇటీవల రిజర్వ్‌బ్యాంకు, ఇతర కేంద్ర ఆర్థిక అధికారులతో జరిగిన ఒక భేటీలో కూడా ఇదే అంశంపై చర్చకు వచ్చినట్లు తెలిసింది. దీని వల్ల ఉద్యోగులకు సంబంధించిన అన్ని వివరాలు ప్రభుత్వానికి అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు చేసే చెల్లింపులను ఆధార్ అనుసంధానిత వ్యవస్థ ద్వారానే చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ అంశాలపై ఇప్పటికే రిజర్వ్‌బ్యాంకు పరిశీలన చేస్తున్నట్లు తెలిసింది.

దశాబ్దాలు గడిచినా దక్కని పరిహారం

- భోపాల్ గ్యాస్ విషాదంలో తేలని మృతుల సంఖ్య
- ఇదే అంశంపై 10న సుప్రీంకోర్టులో విచారణ

లోపలి పేజీలో..

ఆసుపత్రిలో చేరిన సోనియా గాంధీ

ఢిల్లీ : కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఢిల్లీలోని గంగా రామ్ హాస్పిటల్‌లో చేరారు. శ్వాస సంబంధ సమస్యలతో బాధపడుతున్న సోనియా బుధవారం గంగా రామ్ హాస్పిటల్‌లో చేరారు. సోనియా హాస్పిటల్‌కు వెళ్లిన సమయంలో ఆమె వెంట ప్రియాంక వాద్రా కూడా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. రొటీన్ చెకప్ కోసం వచ్చారని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. సోనియా గాంధీ శ్వాసకోశ ఇన్ఫెక్షన్ తో ఇబ్బందిపడుతున్నారు. మంగళవారం నుంచి అస్వస్థతలో ఉన్నట్లు తెలుస్తోంది. మంగళవారం యూపీలో కొనసాగుతున్న రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర'లో కొంత సమయం పాల్గొని మళ్లీ ఢిల్లీకి తిరిగి వచ్చారు.

'వీరసింహారెడ్డి'కి జగన్ సర్కారు షాక్

- ఒంగోలులో ప్రీరిలీజ్ ఈవెంట్‌కు అనుమతి నిరాకరణ

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

సినీ హీరో నందమూరి బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి సినిమాకు రాష్ట్ర ప్రభుత్వం షాకిచ్చింది. జనవరి 6న ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను మొదట ఒంగోలులోని పివిఆర్ మినీ స్టేడియంలో నిర్వహించాలని తలపెట్టారు. అధికారుల నుంచి అనుమతి అభించకపోవడంతో ఎబియం గ్రౌండ్‌లో నిర్వహించేందుకు మైత్రీ మూవీ మేకర్స్ భారీ ఏర్పాట్లు చేసింది. చివరి నిమిషంలో ప్రతిపాదిత ప్రాంతంలో వేడుకను నిర్వహించేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. వేడుకకు భారీగా బాలకృష్ణ అభిమానులు తరలివచ్చే అవకాశం ఉందని, దీంతో నగరంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగే అవకాశం ఉందని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పోలీసులు అనుమతి నిరాకరించారు. అభిమానుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని వేదికను మార్చుకోవాలని సూచించారు. రాజకీయ ఒత్తిడి వల్లే అనుమతులు ఇవ్వడం లేదని బాలయ్య అభిమానులు ఆరోపిస్తున్నారు.

రూ.19.7 వేల కోట్లతో ఎన్‌జిహెచ్ మిషన్

- కేంద్ర కేబినెట్ ఆమోదం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో



నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ (ఎన్‌జిహెచ్) మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బుధవారం నాడిక్కడ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం సమావేశమైంది. రూ.19,744 కోట్ల ప్రారంభ వ్యయంతో చేపట్టనున్న ఎన్‌జిహెచ్‌కు ఆమోదముద్ర వేసింది. అవుట్లే కార్యక్రమం కోసం రూ.17,490 కోట్లు, పైలట్ ప్రాజెక్టులకు రూ.1,466 కోట్లు, ఆర్‌అండ్‌డి కోసం రూ.400 కోట్లు, ఇతర మిషన్ భాగాలకు రూ.388 కోట్లు వ్యయం చేయనున్నట్లు తెలిపింది. కాగా మాజీ రక్షణ మంత్రి, నాలుగుసార్లు గోవా ముఖ్యమంత్రిగా పనిచేసిన మనోహర్ పారికర్ స్మారకార్థం గోవాలోని గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి 'మనోహర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్' (మోపా-గోవా)గా నామకరణం చేసేందుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతోపాటు ఎస్‌జివిఎన్ ద్వారా హిమాచల్ ప్రదేశ్‌లోని 382 మెగావాట్ల సున్నీ డ్యామ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ కోసం పెట్టుబడి ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఈఎ) ఆమోదం తెలిపింది. అలాగే పబ్లిక్ సర్వీస్ బ్రాడ్‌కాస్టింగ్‌కు 2025-26 వరకు రూ.2,539.61 కోట్లతో సెంట్రల్ సెక్టార్ 'బ్రాడ్‌కాస్టింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ నెట్‌వర్క్ డెవలప్‌మెంట్ (బైండ్)' పథకాన్ని ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఈఎ) ఆమోదించింది. దేశ జనాభాలో 80 శాతం కంటే ఎక్కువ మందిని కవర్ చేయడానికి ఆల్ ఇండియా రేడియోకి సంబంధించిన ఎఫ్‌ఎం కవరేజ్ పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 8 లక్షల డిడి ఉచిత డిష్ డిటిహెచ్ సెట్ టాప్ బాక్స్‌లు (డిటిబిలు) మారుమూల, గిరిజన, మావోయిస్టు ప్రభావిత, సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలకు చేరువ అవుతోందని పేర్కొంది.

సింగిల్ జడ్జి తీర్పు కొట్టివేయండి

- హైకోర్టులో టి.సర్కార్ పిటిషన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించాలన్న హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సవాల్ చేసింది. సింగిల్ జడ్జి తీర్పును కొట్టివేయాలని కోరింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం, డిజిపి, సిట్, సైబరాబాద్ సిపి, రాజేంద్రనగర్ ఎసిపిలు ఉమ్మడిగా బుధవారం హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేసింది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సిబిఐకి కేసును అప్పగంచడమంటే కేసు అవసరంలేనట్లేనని పిటిషన్‌లో ప్రభుత్వం పేర్కొంది. హైకోర్టు సిజె జస్టిస్ ఉజ్జల్ భుయాన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించనుంది. కాగా, కేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించాలని ఈ కేసులో నిందితులు నందకుమార్, రామచంద్ర భారతి, తెలంగాణ బిజెపి కార్యదర్శి హైకోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వ కనుసన్నల్లో సిట్ పని చేస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. బిజెపి నాయకులు దాఖలు చేసిన పిటిషన్‌కు విచారణార్హత లేదని కోర్టు తిరస్కరించింది. నిందితుల వాదనలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి కేసు విచారణను సిబిఐకి అప్పగిస్తూ గత డిసెంబర్ 26న తీర్పు ప్రకటించారు.

చుక్కల భూములిక 'అనాధీనం'

గెజిట్ నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

చుక్కల భూములన్నీ ఆర్‌ఎస్‌ఆర్ (రీ సెటిల్‌మెంట్ రిజిస్టర్)లో 'అనాధీనం' భూములుగా మారనున్నాయి. ఇందుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం డిసెంబరు29న విడుదల చేసినప్పటికీ బుధవారం వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీ సర్వే జరుగుతున్న నేపథ్యంలో ఆర్‌ఎస్‌ఆర్‌లో నమోదైన చుక్కల భూములు రీ సర్వే ప్రక్రియకు అడ్డంకిగా మారినట్లు ఇటీవల పలు జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం గెజిట్‌ను విడుదల చేసింది. రెవెన్యూ సమస్యలపై ఈనెల 6న విజయవాడలో రెవెన్యూ జోన్‌లోని కలెక్టర్లతో డిప్యూటీ సిఎం ధర్మాన ప్రసాదరావు, సిసిఎల్‌ఎ కమిషనరు సాయిప్రసాద్ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. పలు ప్రాంతాల్లో ఆర్‌ఎస్‌ఆర్‌లో పట్టాదారు పాసుపుస్తకంలో భూ యజమాని పేరు లేక పోవడం, రిమార్కుల కాలంలో చుక్కల భూమిగా నమోదైన భూములు వేల ఎకరాల్లో ఉన్నాయి. ఇకపై వాటన్నింటిని 'అనాధీనం' అని పేర్కొంటారు. భూ యజమానులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నిషేదత భూముల జాబితానుంచి తొలగించేందుకు 22-ఎ ఆఫ్‌ది రిజిస్ట్రేషన్ యాక్ట్ 1908 నుంచి మినహాయిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసింది. ప్రస్తుతం శాసనసభ సమావేశాలు జరగనందున వెంటనే చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని గవర్నర్ అభిప్రాయపడ్డారని గెజిట్‌లో పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా చుక్కల భూములు సుమారు లక్ష ఎకరాల వరకు ఉండవచ్చని ఓ అంచనా. దశాబ్దాల కాలంగా చుక్కల భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరక్క భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ భూములను క్రమబద్ధీకరించి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని రెవెన్యూ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్న రైతులు ఎందరో ఉన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన

- యనమల విమర్శ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని శాసనమండలిలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. హిట్లర్, తుగ్లక్, గోబెల్స్‌లకు ప్రతిరూపంగా జగన్ పాలన సాగుతోందని బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. పాలకులను ప్రశ్నించే, విమర్శించే హక్కు ప్రతిపక్షానికి, పౌరులకు రాజ్యాంగం కల్పించిందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆర్టికల్ 19ను అడ్డుకునే చట్టమే లేదని తెలిపారు. అత్యంత దుర్మార్గమైన బ్రిటీష్ కాలం నాటి యాక్ట్ 1861 ఉపయోగించి రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ధర్నాలు, నిరసనలు, ర్యాలీలు, సభలు, రోడ్‌షోలు నిర్వహించుకోవడానికి అనుమతి నిరాకరిస్తూ జగన్ ప్రభుత్వం అర్ధరాత్రి చీకటి జిఓ 1 జారీ చెయ్యడం దుర్మార్గపు చర్య అని విమర్శించారు. రాష్ట్రపతి అనుమతి లేకుండా ఇష్టానుసారంగా చట్టాలను మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ధోరణిని అరికట్టలేకపోతే ప్రజాస్వామ్య మనుగడ పెను ప్రమాదంలో పడటం ఖాయమని తెలిపారు. టిడిపి ప్రభుత్వం అడ్డుకొంటే జగన్ పాదయాత్ర చేసేవారా అని ప్రశ్నించారు.

పురుగుమందు డబ్బాలతో రైతుల ఆందోళన

రంగు మారిన ధాన్యం కొనుగోలు చేయాలంటూ నిరసన

ప్రజాశక్తి - కాళ్ల(పశ్చిమగోదావరి)

ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పురుగు మందు డబ్బాలు, పెట్రోల్ బాటిళ్లతో రైతులు ఆందోళన చేపట్టారు. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలం చెరుకుమిల్లి గ్రామానికి చెందిన వేగేశ్న శ్రీనివాసరాజు, పెద్దింటి జగన్నాథం, పొట్లూరి శ్రీను తదితరులు సుమారు 350 బస్తాల ధాన్యాన్ని సీసలి గ్రామంలోని రైస్ మిల్లుకు ఐదు రోజుల క్రితం తీసుకొచ్చారు. రంగు మారిన ధాన్యాన్ని రైస్‌మిల్ యాజమాన్యం కొనుగోలు చేయకపోవడంతో రహదారిపై లారీలను అడ్డుగా పెట్టి, పురుగుమందు డబ్బాలు, పెట్రోల్ బాటిళ్లతో నిరసన దీక్ష చేపట్టారు. బాధిత రైతులకు మద్దతుగా ఎమ్మెల్యే మంతెన రామరాజు, తెలుగు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి భూపతి రాజు తిమ్మరాజు, తదితరులు నిరసన దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామరాజు మాట్లాడుతూ.. రంగు మారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న సమస్యను పరిష్కరించకపోతే రైతు ఉద్యమాలు చేపట్టే అవకాశం ఉందని హెచ్చరించారు. దీంతో రైస్ మిల్లర్ యాజమాన్యంతో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ టి.శివరామప్రసాద్, తహశీల్దార్ కృష్ణార్జునరావు, ఎఒలు సిహెచ్.జయవాసుకి, ప్రియాంక, ఎస్‌ఐ మల్లికార్జున్ రెడ్డి తదితరులు చర్చించారు. ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించేందుకు అంగీకరించారు. లారీ వెయిటింగ్ ఛార్జీలో రూ.20 వేలు రైస్ మిల్లర్ యాజమాన్యం, మిగిలిన రూ.పదివేలు రైతులు భరించేలా ఒప్పందం చేసుకున్నారు. దీంతో రైతులు దీక్ష విరమించారు.

పురుగు మందు, పెట్రోల్ డబ్బాలతో ఆందోళన చేస్తున్న రైతులు

సంక్రాంతికి 6,400 ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని 6,400 ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు ఎపిఎస్ ఆర్‌టిసి పేర్కొంది. ప్రత్యేక బస్సులు కూడా సాధారణ చార్జీలతోనే నడుస్తాయని తెలిపారు. రిటర్న్ జర్నీ కన్సెషన్ కాన్సెప్ట్‌కి ప్రయాణీకుల నుంచి మంచి ఆదరణ లభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రత్యేక బస్సులు ఈ నెల 6 నుంచి 14 వరకు, సంక్రాంతి తర్వాత రోజుల్లో ఈనెల 16 నుంచి 19 వరకు బస్సు సర్వీసులు నడిపేందుకు ఆర్‌టిసి సమాయత్తమవుతోందని తెలిపారు.

FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/554/2019 13-12-2022

Indian Overseas Bank, Loyola Nagar Branch, Guntur District
Versus
Sri Paladugu Chaitanya

To
(CD-1) Sri Paladugu Chaitanya, S/o Venkata Rayudu, Flat No.14, Sivaleela Apartments, 3rd Lane, Ashok Nagar, Guntur District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Vishakhapatnam in OA/742/2017 an amount of **Rs.41,80,598.75** ps (Rupees Forty One Lakhs Eighty Thousands Five Hundred Ninety Eight And Paise Seventy Five only) along with pendentellite and future interest @ 12.75% p.a. with simple interest yearly rests from 03/08/2017 till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **18/01/2023** at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

Given under my hand and the seal of the Tribunal, on this date: 13/12/2022
(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer

FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/244/2018 21-12-2022

Indian Overseas Bank, Gandhinagar Branch, Vijayawada
Versus
Sri Hanumaula Venkata Suresh Kumar

To
(CD-1) Sri Hanumaula Venkata Suresh Kumar, S/o Ramakotaiah, D.No.48-12-167, ESI Bus Stop, Gundadala, Vijayawada.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Vishakhapatnam in OA/246/2015 an amount of **Rs.59,85,307/-** (Rupees Fifty Nine Lakhs Eighty Five Thousand Three Hundred Seven only) along with pendentellite and future interest @ 13.50% per annum with half yearly rests on the above said amount from 27/03/2015 till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **08/02/2023** at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

Given under my hand and the seal of the Tribunal, on this date: 21/12/2022
(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer

FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/206/2018 21-12-2022

Indian Overseas Bank, Gandhinagar Branch, Vijayawada
Versus
Kundaravalli Venkata Rajesh

To
(CD-1) Kundaravalli Venkata Rajesh, S/o Rajendra Prasad, D.No.5-131, Sivalayam Street, Vanakuru, Penamaluru, Krishna District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Vishakhapatnam in OA/43/2015 an amount of **Rs.56,51,327/-** (Rupees Fifty Six Lakhs Fifty One Thousand Three Hundred Twenty Seven only) along with pendentellite and future interest @ 13.50% per annum with monthly rests on the above said amount from 12/01/2015 till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **08/02/2023** at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

Given under my hand and the seal of the Tribunal, on this date: 21/12/2022
(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer

FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/208/2018 21-12-2022

Indian Overseas Bank, Gandhinagar Branch, Vijayawada
Versus
Sri Shaik Lal

To
(CD-1) Sri Shaik Lala, S/o Mastan Vali, D.No.75-14-32B, Karakatta South Road, Bhavanipuram, Vijayawada.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Vishakhapatnam in OA/45/2015 an amount of **Rs.56,51,327/-** (Rupees Fifty Six Lakhs Fifty One Thousand Three Hundred Twenty Seven only) along with pendentellite and future interest @ 13.50% per annum with monthly rests on the above said amount from 12/01/2015 till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **08/02/2023** at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

Given under my hand and the seal of the Tribunal, on this date: 21/12/2022
(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client Sri Mettupally Santosh Reddy. S/o Late M.Venkat Reddy is intending to purchase the Open Land bearing Plot No.46, admeasuring 240 Sq.yards or equalent to 200.64 Sq Meters in Sy.No.94 situated at INJAPUR village, Abdullapurmet Mandal, Rangareddy District with the boundaries NORTH-Plot No.45, SOUTH-Plot No.47, EAST-30' Wide Road, WEST-Plot No.42, from its original owner Sri Sandeboina Harish Yadav, S/o Tirupathi, represented by his Registered AGPA (with Posession) Holder namely Sri Kappari Jagadishwar Reddy, S/o Late K.Harikishan Reddy, R/o Mahankal Village, Maheswaram Mandal, Ranga Reddy District and thereby paid the sufficient sale consideration.
That if any person/s have any objec tions or claims in respect above property, may contact the under signed along with all original documents within (7) days from the date of this publication, failing which my client shall complete the sale transaction and thereafter no such claims or objections entertained.

Sd/-(PANUGANTY ARUN KUMAR),
Advocate,
1-5-636, New Marutinagar,
Kothapet,
Medchal-Malkajgiri District
Ph.No.9703436129
Dated:04-01-2023

చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం అప్రజాస్వామికం

- సిపిఎం, సిపిఐ ఖండన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కుప్పం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడు పర్యటనను పెద్దూరులో పోలీసులు అడ్డుకోవడాన్ని సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బుధవారం ఉమ్మడిగా ప్రకటన విడుదల చేశారు. రోడ్‌షోలు, ప్రదర్శనలను నిషేధించే జిఒను అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష నాయకుడిని సొంత నియోజకవర్గంలో తిరగకుండా అడ్డుకోవడం గంటకుపైగా రోడ్డుపైనే నిలబెట్టడం అప్రజాస్వామికమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ చర్యను ప్రతిఒక్కరూ ఖండించాలని కోరారు. ఒకవైపు ముఖ్యమంత్రి సహా మంత్రులు, అధికారపార్టీ ఎమ్మెల్యేలు యధేచ్ఛగా తిరుగుతూ ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలపై నిషేధం విధించడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. పౌరుల ప్రాథమిక హక్కులకు తీవ్ర విఘాతమని, తక్షణం నల్ల జిఓను ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా చంద్రబాబు పర్యటనను స్వేచ్ఛగా, శాంతియుతంగా జరగడానికి అనుమతించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు రక్షణ కల్పించే పేరుతో ప్రజలపైనే దాడులు, లాఠీఛార్జీలు చేయడం అమానుషమని వివరించారు. దాడిలో మహిళ స్పృహ తప్పిపోయిందని, ప్రభుత్వమే శాంతి భద్రతలకు విఘాతం కల్పించడం గర్హనీయమని తెలిపారు. తక్షణం ఆంక్షలు ఎత్తివేసి శాంతియుతంగా, సామరస్య పూర్వకంగా సభలు, సమావేశాలు జరిగేందుకు పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

జీతాలు ఇంకెప్పుడు ఇస్తారు?

- ఎపిటిఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతనాలు, పెన్షనర్ల పెన్షన్లు ఎప్పుడిస్తారో చెప్పాలని ఎపిటిఎఫ్ రాష్ట్రప్రభుత్వాన్ని నిలదీసింది. డిసెంబర్‌లో పనిచేసిన కాలానికి నేటికీ వేతనం రాలేదని ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, ఎస్ చిరంజీవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకెన్ని రోజులకు పడుతుందో తెలపాలని కోరారు. నవంబర్ జీతాలు డిసెంబర్ 13 నుంచి 18వ తేది వరకు వేశారని తెలిపారు. ప్రతి నెలా ఇలా జీతాలు ఆలస్యం కావడం వల్ల సమాజంలో ఉద్యోగ, ఉపాధ్యాయుడు, పెన్షనర్ గౌరవం తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస అవసరాలు తీర్చుకోలేక, ఇఎంఐ బ్యాంక్ లోన్ల వడ్డీలు పెరుగుతున్నాయని తెలిపారు. తక్షణమే డిసెంబర్ జీతాలు, పెండింగ్‌లో ఉన్న పిఎఫ్, ఎజిఎల్‌ఐ లోన్లు, క్లైమ్స్, సరెండర్ లీవ్ ఎన్‌కాష్‌మెంట్, డిఎ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటో మరోదశ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.

పెనాల్టీలు కట్టలేకపోతున్నాం: టిఎన్‌యుఎస్

జీతాలు ఆలస్యమవ్వడంతో ఇఎంఐలను సకాలంలో చెల్లించలేక పెనాల్టీలు కట్టాల్సి వస్తుందని టిఎన్‌యుఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మన్నం శ్రీనివాస్, శ్రీరామశెట్టి వెంకటేశ్వర్లు మరో ప్రకటనలో తెలిపారు. ప్రతి నెల జీతాలు ఆలస్యమవ్వడం ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. జీతాలు, పెన్షన్లు సకాలంలో జమ చేయాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం తగదు : పవన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి కుప్పం పర్యటనను అడ్డుకోవడం తగదని జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజావ్యతిరేక విధానాలను పాలకులు అమలు చేస్తుంటే ప్రజాపక్షం వహించడం ప్రతిపక్షపార్టీల బాధ్యత అని పేర్కొన్నారు. చీకటి ఉత్తర్వులు ఇవ్వకుండానే అందులోని దురుద్దేశ్యాలను అక్టోబరులో తన విశాఖ పర్యటనలో పోలీసులు వెల్లడించారని, ప్రజలకు అభివాదం చేయకూడదని, హోటల్ బయటకు రాకూడదని నిర్బంధాలు విధించారని ఆయన గుర్తు చేశారు. చీకటి ఉత్తర్వులను బూచిగా చూపి చంద్రబాబు కుప్పం పర్యటనను తాజాగా అడ్డుకున్నారని, ఉత్తర్వులు కేవలం ప్రతిపక్షపార్టీలకేనా? సిఎం జగన్‌కు వర్తించవా? అని పవన్‌కల్యాణ్ ప్రశ్నించారు. జగన్ రాజమండ్రి పర్యటనలో నిర్వహించిన రోడ్ షో జిఒ నం.1 కింద ఉల్లంఘనో కాదో పోలీసు ఉన్నతాధికారులు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నియంతృత్వ పాలకుల విధానాలను ప్రజాస్వామ్యవాధులు ఖండించాలన్నారు.

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan,
Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
RC/354/2018 20-12-2022
Union Bank of India, Main Branch, Vijayawada
Versus
Sri Kanuparthi Trinath Vijay Kumar & Another

To
(CD 1) Sri Kanuparthi Trinath Vijay Kumar, S/o. Late Krishna Rao, D.No. 23-12-25A, Abburivari Street, Satyanarayanapuram, Vijayawada, Krishna District.
(CD 2) Sri Bitra Sudhakar, S/o. Prakasa Rao, D.No. 30-6-18, Likkipullaiah Street, Durga Agraharam, Governorpet, Vijayawada, Krishna District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/409/2013** an amount of **Rs. 53,37,235/- (Rupees Fifty Three Lakhs Thirty Seven Thousand Two Hundred Thirty Five only)** along with pendentellite and future **interest @ 13.50% p.a. with monthly rests from 01/11/2013** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 31/01/2023 at 10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date : 20-12-2022
(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer

విశాఖ డెయిరీ చైర్మన్ తులసీరావు కన్నుమూత



ఆడారి తులసీరావు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు (84) బుధవారం మృతిచెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొద్ది రోజుల క్రితం విశాఖపట్నం నుంచి హైదరాబాద్ కిమ్స్ ఐకాన్‌కు తరలించి వైద్య సేవలందిస్తున్నారు. చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తులసీరావు 1939 ఫిబ్రవరి 1న ప్రస్తుత అనకాపల్లి జిల్లా యలమంచిలిలో జన్మించారు. పదో తరగతి వరకు చదువుకున్నారు. 1962లో కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. రెండేళ్ల తరువాత జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించి 25 ఏళ్లపాటు కొనసాగారు. 1985లో టిడిపిలో చేరి జిల్లా పార్టీ అధ్యక్షునిగా పని చేశారు. విశాఖ డెయిరీ చైర్మన్‌గా 1986లో బాధ్యతలు చేపట్టిన ఆయన మరణించే వరకు కొనసాగారు. విశాఖ డెయిరీ ట్రస్ట్ తరపున కృషి ఆసుపత్రిని నిర్మించారు. అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈయన కాలంలో విశాఖ డెయిరీకి అనేక అవార్డులు లభిం చాయి. ఆయ నకు భార్య జయలక్ష్మి, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తె రమాకుమారి యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పనిచేస్తున్నారు. మొదటి కుమారుడు సంతోష్. రెండో కుమారుడు ఆనందకుమార్ వైసిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గానూ, విశాఖ డెయిరీ వైస్ చైర్మన్‌గానూ ఉన్నారు. గురువారం ఉదయం తులసీరావు పార్థివదేహాన్ని హైదరాబాద్ నుంచి యలమంచిలికి తీసుకురానున్నారు.

అవకతవకలకు పాల్పడిన అధికారులపై చర్యలు

ఫుడ్ కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయ ప్రతాప్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజాపంపిణీ వ్యవస్థ, మహిళా శిశు సంక్షేమశాఖ (అంగన్‌వాడీ), మధ్యాహ్నభోజన పథకం, సంక్షేమశాఖ, ప్రధాన మంత్రి మాతృవందన యోజన పథకాల అమలులో అవకతవకలకు పాల్పడిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. విజయవాడలోని రాష్ట్ర ఆహార కమిషన్ కార్యాలయంలో అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రేషన్ సరుకులు కార్డుదారులకు సక్రమంగా అందేలా అధికార యంత్రాంగం చూడాలని, అంగన్ వాడీ సెంటర్లలో గర్భిణీ స్త్రీలు/ బాలింతలు/పిల్లలకు ప్రభుత్వ నిబంధనల మేరకు భోజనం, గుడ్లు, వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణకిట్, బలామృతం పంపిణీ చేయాలని సూచించారు. పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం, కోడిగుడ్లు అందించాలని ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో సభ్య కార్యదర్శి ఐఎఎస్ అధికారి విజయసునీత, రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బక్క ముంతల కాంతారావు, లక్ష్మీరెడ్డి ఇండేల, జక్కంపూడి కృష్ణ కిరణ్, ఉప సంచాలకులు పి.సురేష్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

కుప్పం.. ఉద్రిక్తం

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షురాలు వసంతమ్మ ఈ ఘటనలో స్పృహ కోల్పోయారు. దీంతో, టిడిపి మహిళా కార్యకర్తలు బైఠాయించి ధర్నా నిర్వహించారు. వసంతమ్మను ఆస్పత్రికి తరలించారు. అనంతరం అందరూ కలిసి చంద్రబాబునాయుడుకు స్వాగతం పలికేందుకు కర్ణాటక సరిహద్దుకు సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో వెళ్లారు. 120 పెద్దూరు వద్ద చంద్రబాబు కారును డిఎస్‌పి సుధాకర్‌రెడ్డి అడ్డుకొని అనుమతి లేదంటూ నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నించారు. ఈ నోటీసును చంద్రబాబు తీసుకోలేదు. ఏ హక్కుతో తనను అడ్డుకుంటున్నారో రాతపూర్వకంగా తెలపాలని చంద్రబాబు నిలదీయడంతో డిఎస్‌పి వెనుదిరిగారు. దాదాపు గంటపాటు అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. 1861 యాక్ట్ ప్రకారం అనుమతించలేమని పోలీసులు సమాధానం ఇచ్చారు. దీంతో, చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిటీష్ నాటి చట్టాలను తీసుకొచ్చి అమలు చేస్తామంటే కుదరదన్నారు. పెద్దూరులో పాదయాత్ర చేస్తానని చంద్రబాబు తేల్చి చెప్పారు. చిన్నపాటి మైకులోనే రెండు స్పీకర్లతో చంద్రబాబు ప్రసంగం కొనసాగింది. పాదయాత్రగా ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

అవి రాణి కమలాదేవి భూములే : హైకోర్టు

ప్రజాశక్తి, అమరావతి

విశాఖపట్నం, వాల్తేరు వార్డు పరిధిలోని పలు సర్వే నెంబర్లలోని దసపల్లా భూములు రాణి కమలాదేవివని హైకోర్టు / సుప్రీంకోర్టులు ఇచ్చిన తీర్పులను ఆ జిల్లా కలెక్టర్ అమలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తీర్పులు వచ్చి 12 ఏళు అయినా అమలు చేయకపోవడం కోర్టు ధిక్కారమే అవుతుందని చెప్పింది. తీర్పుకు అనుగుణంగా ప్రభుత్వం గత ఏడాది సెప్టెంబర్ 27న ఇచ్చిన మెమోను గరిష్టంగా 15 రోజుల్లో అమలు చేయాలంది. విచారణను ఈ నెల 23కి వాయిదా వేస్తూ జస్టిస్ వి.సుజాత ఇటీవల తీర్పు చెప్పారు. వాల్తేరు వార్డులోని సర్వే నెంబర్లు 1027, 1028, 1029, 1136, 1197లోని భూమిని ప్రభుత్వ భూమిగా ప్రభుత్వం 2015లో పేర్కొంది. దీనిని రద్దు చేయాలని కమలారాణి వేసిన రిట్‌పై ఉత్తర్వులను అమలు చేయాలంది.

(మొదటి పేజీ తరువాయి)

సేవలను అదానీ గ్రూపునకు కేటాయించేందుకు అనుమతించిన నీచమైన కుట్రకు వ్యతిరేకంగా ఈ సమ్మెకు పిలుపిచ్చారు. అదానీ గ్రూపు - అదానీ ఎలక్ట్రిసిటీ నవీ ముంబయి లిమిటెడ్, అదానీ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్‌లు దాఖలు చేసిన పిటిషన్ తప్పుడు సమాచారంతో కూడినదని, అపోహలు సృష్టించేలా వుందని, అసమగ్రంగా వుందని, తప్పులు తడకలతో వుందని సిఐటియు ప్రకటన పేర్కొంది. ఆ గ్రూపు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో వుందని, పైగా విద్యుత్ పంపిణీ సేవల్లో ఎలాంటి అనుభవం లేదని పేర్కొంది. ఏ కంపెనీకైనా లైసెన్స్ మంజూరు చేయాలంటే ముందుగా ఆ కంపెనీకి తగిన పెట్టుబడుల సామర్థ్యం వుండాలని, పైగా రుణాలు పొందేందుకు అర్హత వుండాలని లేదా ప్రవర్తనా నియమావళి వుండాలని పేర్కొంటున్న విద్యుత్ చట్టం, 2003లో సెక్షన్ 14 (లైసెన్స్ మంజూరు) కింద చాలా బలమైన, చెల్లుబాటయ్యే, సమర్థనీయమైన అభ్యంతరాలు ఇవని సిఐటియు పేర్కొంది. మంగళవారం నుండి జరుగుతున్న మూడు రోజుల సమ్మె వంద శాతమూ విజయవంతమైందని పేర్కొంది. మహారాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తి, ప్రసార, పంపిణీ సంస్థలు సమ్మె బాటలో నడిచాయి. అదానీ గ్రూపును విద్యుత్ పంపిణీ రంగంలోకి చొప్పించేందుకు గత రెండు మాసాలుగా జరుగుతున్న యత్నాలను కార్మికులు,

'మహా' విద్యుత్ ఉద్యోగుల సమ్మె సక్సెస్

ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కానీ ప్రజలు, కార్మికులు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. అదానీ కోరల నుండి మహారాష్ట్ర విద్యుత్ సంస్థను కాపాడుకోవడానికి సమ్మెకు దిగడం తప్ప మరో మార్గం లేదని తపన్‌సేన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమ్మె కారణంగా ప్రభుత్వ సేవలకు ఎలాంటి భంగం వాటిల్లినా, ప్రజలు ఇబ్బందులు పడినా అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మొండిపట్టుదలతో వ్యవహరిస్తూ, మూర్ఖత్వంతో ప్రైవేటీకరణ దిశగా చేపడుతున్న చర్యలకు వ్యతిరేకంగా విద్యుత్ కార్మికుల ప్రతిఘటనకు ఈ సమ్మె ఒక ఉదాహరణ అని అన్నారు. తక్షణమే మెస్మా చట్టాన్ని ఉపసంహరించాలని సిఐటియు డిమాండ్ చేసింది. సమ్మె చేస్తున్న కార్మికులకు అనుకూలంగా సంబంధిత సమస్యలను పరిష్కరించాలని కోరింది. సమ్మె చేస్తున్న మహారాష్ట్ర విద్యుత్ ఉద్యోగులకు మద్దతుగా సంఘీభావంగా అన్ని రంగాలకు చెందిన కార్మికులు, ప్రజలు ఈ కార్యాచరణలో పాల్గొనాలని సిఐటియు పిలుపిచ్చింది.

పెట్రో సమాఖ్య అభినందన

భారత పెట్రోలియం, గ్యాస్ కార్మికుల సమాఖ్య (పిజిడబ్ల్యుఎఫ్‌ఐ) కూడా సమ్మె చేస్తున్న మహారాష్ట్ర విద్యుత్ సిబ్బందిని అభినందించింది. పెట్రోలియం, గ్యాస్ రంగం కూడా ఇదే రీతిన ప్రైవేటీకరణ దాడులను ఎదుర్కొంటోందని, ఈ నేపథ్యంలో విద్యుత్ సిబ్బంది ఇబ్బందులను తాము అర్థం చేసుకున్నామని సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు నోజెన్ చుటియా, ప్రదీప్ మయేకర్‌లు పేర్కొన్నారు. తక్షణమే వారి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రయివేటీకరించం : ఫడ్నవీస్

సమ్మెతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. సమ్మెలో భాగస్వాములుగా ఉన్న 32 సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం బుధవారం మధ్యాహ్నం చర్చలు చేపట్టింది. విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రయివేటీకరణ చేయబోమని, ఉద్యోగుల, కార్మికుల సంక్షేమానికి హానీ చేసే ఏ చర్యలూ తీసుకోబోమని ఈ చర్చల అనంతరం మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రకటించారు. ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయబోమని స్పష్టమైన ప్రకటన చేయడంతో ఉద్యోగులు, కార్మికులు సమ్మెను విరమించినట్లుగా కథనాలు వచ్చాయి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) | అమరావతి బ్రాంచి : అమరావతి, గుంటూరు జిల్లా.

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ సాయి తేజ ఎంటర్‌ప్రైజెస్, **పార్టనర్స్ 1) దామర్ల వెంకట భార్గవ్, 2) శ్రీ కాపా అర్జునరావు,** 12-9-12, మంగలభావి వీధి, కొత్తపేట, శివాలయం గుడి, గుంటూరు - 522001. **పార్టనర్స్ / హామీదారు : 1) శ్రీ దామర్ల వెంకట భార్గవ్,** తండ్రి : సుబ్బయ్య, డి.నెం. 12-9-12, మంగలభావి వీధి, కొత్తపేట, శివాలయం గుడి, గుంటూరు - 522001. **2) శ్రీ కాపా అర్జునరావు,** తండ్రి : కాపా సుబ్బయ్య, డోర్ నెం. 16-18-49, అయ్యప్పగిరి వీధి, సాలిపేట, ఉప్పు బజారు, తెనాలి టౌన్, గుంటూరు జిల్లా.

ఫెసిలిటీ / లోన్	లిమిట్స్	సమయం	బకాయి మొత్తము (రూ.) ది. 07-12-2022
Cash Credit	రూ. 50,00,000/-	25-11-2021	Rs. 51,35,339.34

ప్రాథమిక హామీ : షెడ్యూలు : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, కొరిటిపాడు శివారు గుజ్జనగుండ్ల గ్రామం, గుంటూరు మున్సిపల్ లిమిట్స్, కొరిటిపాడు గ్రామం, డి.నెం. 272, మున్సిపల్ అసిస్‌మెంట్ నెం. 885, డోర్ నెం. 1-8-304 దగ్గర మొత్తం ఎకరా 5.66 సెంట్లలోని ఎకరా 1.84 సెంట్లు అందలి ఎకరా 0.71 సెంట్ల భూమిలోని 460 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము. **హద్దులు : తూర్పు :** కాపా అర్జునరావు మరియు సంకుర సుబ్బారాయుడు గారి స్థలము, దక్షిణం : వేమ సూర్యనారాయణ గారి భూమి, **పడమర :** సంకుర సబ్బారాయుడు గారికి చెందిన కప్పుబడిన ఇంటి స్థలము, **ఉత్తరం :** 30 అ॥ వెడల్పు గల రోడ్డు.
పై సరిహద్దుల మధ్యగల భూమి నందలి 460 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **క్యాష్ క్రెడిట్ లోన్ క్రింద మా అమరావతి బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున **మీ ఖాతాను ది. 07-12-2022న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుప బడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 17-12-2022 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇంకా తాగించండి!

- మద్యం ఆదాయం పెంచాలంటూ కేంద్రం లేఖలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

మద్యం అమ్మకాలను మరింతగా పెంచాలని సూచిస్తూ కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి పదేపదే లేఖలు అందుతున్నట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎకనామిక్స్ పాలసీ రీసెర్చ్ సంస్థ గత ఐదు నెలలుగా ఈ మేరకు లేఖలు రాస్తున్నట్లు ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. మద్యం ఆదాయం అనుకున్న స్థాయిలో లేదని, దీనిని మరింతగా పెంచాలన్నది ఈ లేఖల సారాంశం. పైగా తాము చేసిన సూచనలపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలపాలని కోరుతుండటంతో ఏమని జవాబుఇవ్వాలో అర్థంకాని స్థితిలో అధికారులు ఉన్నారు. ఇప్పటికే రాష్ట్ర ఆదాయ వనరుల్లో మద్యం విక్రయాలదే కీలక స్థానం కావడం, దీనిపై విమర్శలు సైతం వస్తుండటం గమనార్హం. ఈ విషయాన్ని తెలియచేసినా మద్యం ఆదాయం పెంచుకోవాల్సిందేనన్నట్లుగా లేఖలు వస్తున్నాయని అధికారులు అంటున్నారు. దీనితో పాటు 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల్లో భాగంగా కొన్ని అంశాలపై కూడా కేంద్ర ప్రభుత్వం నుండి ఒత్తిడి పెరుగుతోంది. రాష్ట్ర ఆదాయ వ్యయాలు, సొంత పన్నుల ఆదాయం, మొత్తం పన్నుల ఆదాయం వంటి అంశాలపై లేఖలు రాస్తూ నూతన లక్ష్యాలను నిర్ధేశిస్తున్నట్లు చెబుతున్నారు. ఆదాయ వ్యయాలకు సంబంధించిన ప్రశ్నలు అడుగుతుండడంపైనా అధికారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వ్యయంపై కేంద్రం, రిజర్వ్‌బ్యాంకు వంటివి తరచూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ ప్రశ్నలకు ఎలాంటి సమాధానాలు చెప్పాలో అర్థం కావడం లేదని అధికారులు అంటున్నారు.

50 వేల మందికి ప్రత్యామ్నాయ స్థలాలు

- కలెక్టర్లను ఆదేశించిన సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నివాసయోగ్యం కాని స్థలాలు పొంది, వాటిపై అభ్యంతరాలతో ప్రత్యామ్నాయ స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నవారికి ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాల్సిందిగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 30.3 లక్షల మంది పేదలకు నివాస స్థలాలు ఇవ్వగా అందులో 50 వేల మంది నుంచి తమకు కేటాయించిన ఇంటి స్థలాలు నివాసయోగ్యంగా లేవని, శ్మశానాల పక్కన ఉన్నాయంటూ అభ్యంతరాలు వచ్చాయి. తమకు ప్రత్యామ్నాయం చూపాల్సిందిగా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులకు నూరు శాతం సంతృప్తి కలిగేలా ఇంటిస్థలాలు కేటాయించాలని జగన్ ఆదేశించారు.

సమాన పనికి సమాన వేతనం

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గఫూర్ డిమాండ్
- ప్రదర్శనలు వదిలేసి భజన చేయాలా?

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని, కార్మికులపై ఎమ్మెల్యేలు, వైసిపి నాయకుల వేధింపులు అధికమయ్యాయని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గఫూర్ ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను పటిష్టంగా అమలుచేయాలని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి రెగ్యులర్ ఉద్యోగులతో పాటే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం మార్చిలో చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రదర్శనలు, ఊరేగింపులు చేయకూడదని ప్రభుత్వం ఆదేశాలిచ్చిందని, ఏమీ చేయకుండా చిడతలతో జగన్‌కు భజన చేయాలా అని ప్రశ్నించారు. వెంటనే ఆ జిఒలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎవరు అడ్డుకున్నా మార్చిలో చలో అసెంబ్లీ నిర్వహించి తీరుతామని తెలిపారు. సిఐటియు 16వ రాష్ట్ర మహాసభ సందర్భంగా బుధవారం ఆయన భీమవరంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై అన్ని తరగతుల కార్మికుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందన్నారు. అంగన్‌వాడీ, ఆశా, విఒఎలపై రాజకీయ వేధింపులు అధికమయ్యాయని, గత ప్రభుత్వం విఆర్ఎలకు ఇచ్చిన విడిఎను నిలిపివేయడమే కాకుండా ఇప్పటి వరకూ ఇచ్చిన సొమ్మును సైతం జీతాల్లోంచి కట్టించుకోవాలని చూడటం వైసిపి ప్రభుత్వ దుర్మార్గపు తీరుకు నిదర్శనమని విమర్శించారు. కేంద్రం నిర్ణయించిన కనీస వేతనం రూ.26 వేలు కూడా ఇవ్వడం లేదని

సమావేశంలో మాట్లాడుతున్న గఫూర్,

విమర్శించారు. దీంతో 50 లక్షల మంది కార్మికులు అర్థాకలితో బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సమానపనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ చర్యలతో లేబర్ డిపార్ట్‌మెంట్ చచ్చిపోయిందని విమర్శించారు. టిఎ, డిఎ తీసుకునే మంత్రిగా కార్మిక శాఖ మంత్రి మారారని ఎద్దేవా చేశారు.

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంస్థలను లేకుండా చేయాలని కేంద్రం చూస్తుండగా అందుకు రాష్ట్ర ప్రభుత్వం వంతపాడుతోందన్నారు. బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ నిధి నుంచి రూ.1200 కోట్లను గత, ప్రస్తుత ప్రభుత్వాలు దారి మళ్లించాయని విమర్శించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికుల హక్కులు, కనీస జీతాలు, రెగ్యులర్ వంటివి లేకుండా చేస్తున్నారని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో కలిసి 2023లో పెద్దఎత్తున పోరాటాలు చేయనున్నట్లు చెప్పారు. కష్టజీవులంతా కలిసిరావాలని మహాసభ పిలుపునిచ్చిందన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది స్కీమ్ వర్కర్లు ఉన్నారని, వీరికి కనీస వేతనాలు కూడా ఇవ్వడం లేదన్నారు. అసంఘటిత రంగంలో మహిళలు అధికమవుతున్నారని, వారిపై లైంగిక వేధింపులు పెరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామిక మహిళలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించాలని, మెటర్నటీ లీవులతోపాటు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. సమస్యలపై ఆందోళనకు దిగితే అక్రమ కేసులు, అరెస్టులు, జైల్లో పెట్టడం, ఇంట్లో నిర్బంధించడం వంటి చర్యలకు ప్రభుత్వం పూనుకుంటుందని విమర్శించారు. కార్మికుల హక్కులపై పోరాటాలు మరింత ఉధృతం చేస్తామన్నారని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ పాల్గొన్నారు.

జగన్ పాలనకు చివరి ఘడియలు : అచ్చెన్న

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జగన్ రాక్షసపాలనకు చివరి ఘడియలు దగ్గరపడ్డాయని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడి సొంత నియోజక వర్గ పర్యటనను అడ్డుకోవడం జగన్ నియంతృత్వ పోకడకు పరాకాష్ట అని బుధవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పం నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలపై జగన్ కనుసన్నల్లో పోలీసులు అరాచకం సృష్టిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారని విమర్శించారు. చీకటి జిఓలు,బలప్రయోగం ద్వారా చంద్రబాబును అడ్డుకోవాలని చూస్తే తర్వాత జరిగే పరిణామాలకు సిఎం జగన్, డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. 'రాష్ట్రంలో ఎమర్జెన్సీ విధించారా' అని ముఖ్యమంత్రి జగన్‌ను టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరో ప్రకటనలో ప్రశ్నించారు. రాష్ట్రం ఏమైనా జగన్ జాగీరా? అని నిలదీశారు. కుప్పంలో పోలీసులు ఏకంగా అప్రకటిత యుద్ధం ప్రకటించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

చీకటి జిఓలతో రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తూ రాష్ట్రాన్ని తన గుప్పెట్లో పెట్టుకోవాలని జగన్ చూస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. జగన్ పెంచిన పన్నులు, చార్జీలు, దోపిడీలు, నవమోసాలు రోడ్డుషోలు, సభల ద్వారా బయటపడతాయనే భయంతో జిఒ 1 తీసుకొచ్చారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

విద్యుత్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మహారాష్ట్రలో అదాని కంపెనీకి ఇస్తున్న పేర్లర్ డిస్ట్రిబ్యూషన్ లైసెన్స్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆ రాష్ట్ర విద్యుత్ బోర్డు ఉద్యోగులు బుధవారం నుంచి 72 గంటల టోకెన్ సమ్మెకు దిగారు. మహారాష్ట్ర విద్యుత్ బోర్డు ఉద్యోగులకు మద్దతుగా ఎపి పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు విజయనగరం జిల్లా దాసన్నపేట విద్యుత్ భవనం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ మహారాష్ట్ర విద్యుత్ బోర్డులో పెర్లర్ డిస్ట్రిబ్యూషన్ లైసెన్స్‌ను అదాని కంపెనీకి ఇవ్వడాన్ని నిరసిస్తూ 2022 విద్యుత్ సవరణ చట్టం పార్లమెంట్‌లో ఆమోదం పొందకుండానే చట్టంలో ఉన్న డిస్ట్రిబ్యూషన్‌ను ప్రయివేట్ కంపెనీలకు ఇవ్వాలనే విధానాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాష్ట్రానికి, ప్రజలకు నష్టం చేసే ఈ ప్రయివేటీకరణ విధానాన్ని విద్యుత్ ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరణ చేయొద్దని, డిస్ట్రిబ్యూషన్‌లో ప్రయివేట్ లైసెన్స్ విధానం అమలు చేయొద్దని డిమాండ్ చేశారు. ప్రజలపై భారాల వేసే ఇటువంటి విధానాలు దేశానికి, రాష్ట్రానికి మంచిది కాదని హెచ్చరించారు.

విద్యుత్ భవనం వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

దేశవ్యాప్తంగా కార్మికులపై నిర్బంధాలు

- సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు సాయిబాబు
- పలు సంఘాల నాయకుల సౌహార్థ్ర సందేశాలు

ప్రజాశక్తి - భీమవరం

నయా ఉదారవాద విధానాలతో కార్మికుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయని సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు సాయిబాబు అన్నారు. సిఐటియు 16వ రాష్ట్ర మహాసభలో బుధవారం ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కుల కోసం, పని భద్రత కోసం గడిచిన మూడేళ్లలో కార్మికులకు అండగా ఉద్యమాలు నిర్వహించడంలో సిఐటియు ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. ఎపి, తెలంగాణ విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన పోరాటాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయమన్నారు. నయా ఉదారవాద విధానాల అమలుతో కార్మికులకు కనీస వేతనాలు అమలయ్యే పరిస్థితి లేదని విమర్శించారు. ఈ విధానాలను అమలు చేసేందుకు దేశవ్యాప్తంగా కార్మికులపై నిర్బంధాలు ప్రయోగిస్తోందన్నారు. గతేడాది తిరుపతిలో జరిగిన కార్మిక మంత్రుల జాతీయ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు ఇవ్వడం బాధాకరమన్నారు.

రవాణా రంగాన్ని నిర్వీర్యం చేస్తోన్న కేంద్రం

సిఐటియు జాతీయ నాయకులు ఆర్.లక్ష్మయ్య

కార్మికుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించకుండా వారిపై అష్టదిగ్బంధనం ప్రయోగించి నిర్బంధించడం దుర్మార్గమని సిఐటియు జాతీయ నాయకులు ఆర్.లక్ష్మయ్య అన్నారు. సిఐటియు 16వ రాష్ట్ర మహాసభలో ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ తరపున సౌహార్థ్ర సందేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు రవాణా రంగాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. ఈ రంగంలోని కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు సంఘటితం కావాల్సిన అవసరం ఉందని అన్నారు.

కార్మిక, కర్షక ఐక్యత అవసరం

- ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య

గ్రామీణ ప్రాంత కార్మిక, కర్షక ఐక్యత అవసరమని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అన్నారు. సిఐటియు 16వ రాష్ట్ర మహాసభలో బుధవారం ఆయన పాల్గొని సంఘం తరపున సౌహార్థ్ర సందేశమిచ్చారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. రైతుల ధాన్యం కొనాలని ప్రభుత్వానికి విన్నవిస్తుంటే కేంద్రం వైపు చూపిస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోలుకు కేంద్రం రూ.ఆరు వేల కోట్లు ఖర్చు పెడుతుంటే..కార్పొరేట్ కంపెనీల నుంచి రూ.నాలుగు వేల కోట్లకే సరఫరా చేసేలా బిజెపి ఎంపిల కమిటీ సూచించడం దుర్మార్గమన్నారు. వ్యవసాయ రంగ సమస్యలు, గ్రామీణ ప్రాంత కార్మికుల సమస్యలపై ఐక్య ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

శ్రామిక మహిళల ఉద్యమం మరింత అవసరం

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి

శ్రామిక మహిళల ఉద్యమం నేడు అవసరమని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి అన్నారు. సిఐటియు 16వ రాష్ట్ర మహాసభలో ఐద్వా రాష్ట్ర కమిటీ తరపున సౌహార్థ్ర సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ.. మహిళలు ఇంటి పని, ఉద్యోగం చేస్తూ నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. దేశంలో రాజ్యాలు రాచరిక పాలన పోయినా వాటి లక్షణాలు ఇంకా ఉన్నాయన్నారు. అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి చెందుతున్నా ఇప్పటికీ దాడులు, వేధింపులు నిత్యకృత్యంగా మారాయని తెలిపారు. కార్మికుల హక్కులు, సమస్యలపై ఉద్యమాలతో పాటు మద్య నిషేధం కోసం కూడా పోరాడాలన్నారు.

సోమువీర్రాజు వల్లే బిఆర్ఎస్‌లోకి వలసలు

- కన్నా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుపై ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ నిప్పులు చెరిగారు. గుంటూరులో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సోము వీర్రాజు వైఖరి వల్లే బిజెపి నుంచి అనేకమంది ఇతర పార్టీల్లోకి వెళ్తున్నారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వానికి ఆయన సహకరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చే కాంట్రాక్టులు తీసుకుని అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇందులో భాగంగానే తన వియ్యంకుడు బిఆర్ఎస్ పార్టీలో చేరినా సోమువీర్రాజు స్పందించడంలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీలోకి ఆంధ్రా నాయకులు వెళ్లడం వెనుక కెసిఆర్, జగన్ కుట్ర ఉందని విమర్శించారు. పవన్ కల్యాణ్‌ను, తెలంగాణలో బండి సంజయ్‌ను బలహీన పర్చేందుకే కొంతమందిని బిఆర్ఎస్‌లోకి పంపుతున్నారని దుయ్యబట్టారు. పవన్ కల్యాణ్‌తో కలిసి పనిచేయాలని అగ్రనాయకత్వం చెప్పినా వీర్రాజు పట్టించుకోవడంలేదన్నారు. తనకు ఒక్కమాటైనా చెప్పకుండా కోర్ కమిటీలో చర్చించకుండా తాను నియమించిన జిల్లా అధ్యక్షులను వీర్రాజు మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎంతో మంది ఇతర పార్టీల నాయకులను బిజెపిలోకి తీసుకువస్తే.. అందరినీ బయటకు పంపేలా వీర్రాజు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

వైసిపి అనుబంధ సంఘాల అధ్యక్షులు వీరే

- మీడియా ఇన్‌ఛార్జిగా భార్గవరెడ్డి
- కేంద్ర కార్యాలయ ఇన్‌ఛార్జిగా లేళ్ల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అధికారపార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలకు నూతన అధ్యక్షులను నియమించింది. వైసిపి కేంద్ర కార్యాలయ ఇన్‌ఛార్జిగా ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని, పార్టీ సోషల్ మీడియా, మీడియా విభాగాల కో ఆర్డినేటర్‌గా సజ్జల భార్గవరెడ్డిని నియమించారు. వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి కేంద్ర కార్యాలయం ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. యువజన విభాగం అధ్యక్షులుగా బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, మహిళా విభాగానికి ఎమ్మెల్సీ పోతుల సునీత, బిసి సెల్‌కు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ఎస్‌టి సెల్‌కు మత్స్యరస వెంకటలక్ష్మి, మేరాజోత్ హనుమంత్ నాయక్‌లను నియమించింది. రైతు విభాగానికి అధ్యక్షులుగా ఎంవిఎస్ నాగిరెడ్డి, విద్యార్థి విభాగానికి పానుగంటి చైతన్య, చేనేత విభాగానికి గంజి చిరంజీవి, వైఎస్ఆర్‌టియుసి అధ్యక్షులుగా గౌతంరెడ్డి, వికలాంగుల విభాగానికి బి కిరణ్‌రాజులను అధ్యక్షులుగా నియమించారు. సాంస్కృతిక విభాగానికి వంగపండు ఉష, ప్రచార విభాగానికి ఆర్ ధనుంజయరెడ్డి పుత్తా ప్రతాప్‌రెడ్డి, గీవెన్స్ సెల్ విభాగానికి అంకంరెడ్డి నాగ నారాయణమూర్తి, న్యాయ విభాగానికి ఎం మనోహర్‌రెడ్డిని అధ్యక్షులుగా నియమించారు. ఐటి విభాగానికి సునీల్ పోసింరెడ్డి, ఎన్ఆర్ఐ విభాగానికి మేడపాటి వెంకట్, వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులుగా ఎమ్మెల్సీ కల్పలతారెడ్డిని నియమించారు. ఎస్‌సి సెల్ విభాగానికి జూపూడి ప్రభాకర్‌రావు, నందిగం సురేష్, కైలే అనిల్‌కుమార్, మొండితోక అరుణ్‌కుమార్‌ను నియమించారు. ఎన్‌టిఆర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా కొరివి చైతన్యను నియమించారు. మైనార్టీ సెల్‌కు షేక్ ఖాదర్‌భాషా, వైఎస్సార్ సేవాదళ్‌కు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, డాక్టర్ల విభాగానికి బత్తుల అశోక్‌కుమార్ రెడ్డిని అధ్యక్షులుగా ప్రకటించారు. క్రిస్టియన్ సెల్‌కు జాన్సన్ మేడిది, వాణిజ్య విభాగానికి పల్లపోతు మురళీకృష్ణ, చిప్పగిరి ప్రసాద్‌ను నియమించారు. ఈ పదవులన్నీ తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రకటించారు.

బంగారం ధరలో రూ.378 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధర ఎగిసిపడుతోంది. బుధవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.378 పెరిగి రూ.56,130కి చేరిందని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ తెలిపింది. ఇంతక్రితం సెషన్‌లో రూ.55,752 వద్ద నమోదయ్యింది. కిలో వెండి ధర రూ.147 తగ్గి రూ.70,675గా పలికింది. డాలర్ విలువ తగ్గడంతో వరుసగా ఆరో వారాల గరిష్టానికి బంగారం ధరలు ఎగబాకాయని మోతిలాల్ ఓస్వాల్ ఫైనాన్సీయల్ సర్వీసెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నవ్‌నీత్ దమానీ పేర్కొన్నారు. ప్రపంచ మార్కెట్‌లో ఒక్క ఔన్స్ పసిడి ధర 1,859 డాలర్లుగా, వెండి ధర 24.24 డాలర్లుగా నమోదయ్యింది.

గూగుల్‌కు ఎన్‌సిఎల్‌టిలో ఎదురుదెబ్బ

- సిసిఐ జరిమానాలో 10% డిపాజిట్ చేయాల్సిందే



న్యూఢిల్లీ : దిగ్గజ సర్చింజన్, టెక్ కంపెనీ గూగుల్‌కు నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి)లో ఎదురుదెబ్బ తగిలింది. కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) విధించిన జరిమానాలో పదిశాతం డిపాజిట్ చేయాలని గూగుల్‌ను బుధవారం ఆదేశించింది. ఆండ్రాయిడ్ మొబైళ్ల వినియోగంలో గూగుల్ తన గుత్తాధిపత్యాన్ని దుర్వినియోగం చేస్తోందన్న ఆరోపణలపై గతేడాది సిసిఐ రూ.1,337.76 కోట్ల జరిమానా విధించిన విషయం తెలిసిందే. అనైతిక వ్యాపార పద్ధతులను మానుకోవాలని సూచించింది. సిసిఐ ఆదేశాలను సవాల్ చేస్తూ గూగుల్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించేందుకు ట్రిబ్యునల్ అంగీకరించింది. గూగుల్ అప్పీల్‌ను విచారణకు స్వీకరించిన ఇద్దరు సభ్యుల బెంచ్.. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు మాత్రం నిరాకరించింది. ఇతరుల వాదనలు కూడా విన్నాక పూర్తి స్థాయి ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు సిసిఐకి నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను ఫిబ్రవరి 13కి వాయిదా వేసింది. "ఆండ్రాయిడ్ వల్ల భారత యూజర్లు, మొబైల్ తయారీ కంపెనీలు ప్రయోజనం పొందుతున్నాయని, భారత డిజిటల్ ప్రయాణంలో ఆండ్రాయిడ్ కీలక పాత్ర పోషించిందని పేర్కొంది. సిసిఐ ఉత్వర్వులతో ఆ ప్రయోజనాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది." అని గూగుల్ ఎన్‌సిఎల్‌టికి వివరణ ఇచ్చింది. దేశంలో ఎలాంటి విచారణా జరపకుండా యూరోపియన్ కమిషన్ ఇచ్చిన ఆదేశాలను సిసిఐ డైరెక్టర్ జనరల్ కాపీ కొట్టారని ఆరోపించింది. ఆ ఆదేశాలను కొట్టివేయాలని గూగుల్ ఎన్‌సిఎల్‌టిని కోరింది.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
టెండరు నెం. 30225665A, తేదీ. 29.12.2022
పని పేరు: BOXN కొరకు మోడిఫైడ్ ఫ్లాప్ డోర్ అసెంబ్లీ డ్రాయింగ్/స్పెసిఫికేషన్ RDSO డ్రాయింగ్ నెం. WD-90007-S01, ALT No. 15, ఐటెం నెం. 1, 4, 5, 6, 7, 9, 10 ప్రకారం అసెంబుల్డ్ కండీషన్. RITES వారిచే తనిఖీ. పరిమాణం: 585 నెంబర్లు.
సూచన: మెటీరియల్ 30 దినములలోగా సప్లయి చేయాలి.
టెండరు తెరచు తేదీ మరియు సమయం:
19.01.2023న 1500 గంటలకు
పూర్తి వివరాలు లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in
సీనియర్ డివిజనల్ మెటీరియల్స్ మేనేజర్, వాల్తేరు
PR-872/N/22-23

నంద్యాల జిల్లా గాంధీచౌక్ వద్ద జిఒ కాపీలను దహనం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాస్వామ్యం గొంతు నొక్కొద్దు

- జిఒ1 కాపీలు దగ్ధం
- పలు జిల్లాల్లో నిరసనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

రహదారిపై ర్యాలీలు, సభలను నియంత్రిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జిఒ నంబర్ 1ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం పలు జిల్లాల్లో ఆందోళనలు, నిరసనలు తెలిపారు. వామపక్షాల ఆధ్వర్యంలో జిఒ కాపీలను దహనం చేశారు. ఈ జిఒను తక్షణమే విరమించుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని పలువురు నాయకులు హెచ్చరించారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో జిఒ కాపీలను దహనం చేశారు. 'ప్రభుత్వం ఇచ్చిన జిఒ ప్రజాస్వామ్యం గొంతునొక్కేలా ఉంది' అని పలువురు మండిపడ్డారు. నెల్లూరులోని గాంధీ బొమ్మ సెంటర్‌లో నిరసన చేపట్టారు. నంద్యాల జిల్లా గాంధీచౌక్ సెంటర్‌లో జిఒ కాపీలను దహనం చేసి నిరసన తెలిపారు. నందికొట్కూరు పొట్టి శ్రీరాములు సెంటర్‌లో వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు జిల్లా ఆలూరు అంబేద్కర్ సర్కిల్‌లో సిపిఐ ఆధ్వర్యంలో జిఒ కాపీలను దహనం చేశారు. కడప, అన్నమయ్య జిల్లాల్లో అఖిలపక్ష, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు. ప్రభుత్వ తీరుపై పలువురు నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

గుంటూరు జిల్లా తాడేపల్లి బోసుబొమ్మ సెంటర్‌లో నిరసన తెలిపి జిఒ కాపీలను దహనం చేశారు. మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్, దుగ్గిరాల, తాడేపల్లి మండలం కుంచనపల్లిలో ఆందోళన చేపట్టారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద జిఒ కాపీలను దహనం చేశారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాన్ని జిఒ నంబర్ 1ను విడుదల చేయడాన్ని నిరసిస్తూ ఒంగోలులోని సాగర్ హోటల్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లా, చీరాలలో గడియారస్థంభం సెంటర్‌లో జిఒ ప్రతులను దహనం చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో చేతికి సంకెళ్లు వేసుకుని సిపిఐ నాయకులు తమ నిరసనను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పాల్గొన్నారు. జిఒ1తో రాజ్యాంగాన్ని ముఖ్యమంత్రి జగన్ అవమానపరిచారని తెలిపారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.

పొగాకు రైతులకు వడ్డీలేని రుణం

- సగానికిపైగా విస్తీర్ణంలో పంట నష్టం
- బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాల పరిధిలో మాండూస్ తుపాను తాకిడికి పొగాకు పైర్లు దెబ్బతిని నష్టపోయిన రైతులకు తాత్కాలికంగా వడ్డీ లేని రుణాలు ఇస్తున్నట్టు పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ అద్ధంకి శ్రీధర్ బాబు తెలిపారు. 1.33 లక్షల ఎకరాల్లో పొగాకు సాగు చేయగా సగానికిపైగా విస్తీర్ణంలో పంట నష్టం జరిగినట్లు అంచనా వేశామని తెలిపారు. గుంటూరు జిల్లా బోర్డు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమ నిధి కింద బోర్డులో రూ.30 కోట్ల నిధులు ఉన్నాయని తెలిపారు. నష్టపోయిన 28,112 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.పది వేలు చొప్పున వడ్డీ లేకుండా రూ.28.11 కోట్ల రుణాలు అందిస్తున్నట్టు తెలిపారు. జాతీయ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు రీ షెడ్యూలు చేయాలని, తిరిగి పంటవేసుకునేందుకు కొత్తగా బ్యారన్‌కు రూ.50 వేలు రుణం ఇవ్వాలని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీకి లేఖ రాశామన్నారు. సాగు చేసిన పైరు 20 నుంచి 40 రోజుల కాలంలో ఉన్నందున ఎక్కువ నష్టం జరిగిందని తెలిపారు. రైతులకు పంట నష్టపరిహారం అందివ్వాలని ప్రభుత్వానికి నివేదిక పంపామని తెలిపారు. రైతులకు పంట నష్ట పరిహారం అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

అధికారాలు లేని గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులు

- డిడిఒ అధికారాల కోసం ఎదురు చూపులు
- సిఎంఓలో రెండు నెలలుగా ఫైలు పెండింగ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులకు డిడిఒ అధికారాలు ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా కల్పి స్తారా? లేదా? అనే అంశంపై ఉద్యోగుల్లో చర్చ నడుస్తోంది. 2019లో రిక్రూట్ అయినప్పటికీ నేటికీ డ్రాయింగ్ అధికారాలు లేకపోవడంతో సీనియర్లకు అసిస్టెంట్లుగానే మిగిలిపోయామనే ఆవేదన గ్రేడ్-5 కార్య దర్శుల్లో కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 13,325 గ్రామ పంచాయతీలుండగా, 15,006 గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో గ్రామ సచివాలయాలు 11,380 కాగా, మిగిలినవి పట్టణాల్లోని వార్డు సచివాలయాలు. 2019లో వీరికి డ్రాయింగ్ అధికారాలు కల్పిస్తూ జిఒ ఎంఎస్ నెంబరు 149ని ప్రభుత్వం విడుదల చేసింది. క్లస్టర్ వ్యవస్థలో పనిచేస్తున్న సీనియర్ పంచాయతీ సెక్రటరీల్లో గ్రేడ్-1 నుంచి గ్రేడ్-4 వరకు ఉన్న వారికి డిడిఓ అధికారాలను కల్పిస్తూ ఆదేశాలిచ్చింది. గ్రేడ్-5 కార్యదర్శులకు ఈ జీఓను అమలు చేయక పోవడంతో వారు సీనియర్లకు సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న పరిస్థితి. గ్రేడ్-5 కార్యదర్శులకు అధికారాలు కల్పించేందుకు సంబంధించిన ఫైలు పంచాయతీరాజ్ శాఖ నుంచి సిఎంఓకు వెళ్లి రెండు నెలలవుతున్నా నేటికీ ఎటువంటి పురోగతి కనిపించలేదు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పంచాయతీ సెక్రటరీని నియమించాలని ప్రభుత్వం భావించినప్పటికీ ఆచరణలో గ్రామ పంచాయతీల కంటే గ్రామ, వార్డు సచివాలయాల సంఖ్య ఎక్కువ కావడంతో అందరినీ ఎలా సర్దుబాటు చేయాలనే అంశంపైనే కసరత్తు నడుస్తోంది. గ్రామ సచివాలయాల్లో గ్రేడ్-5 కార్యదర్శులుగా ప్రస్తుతం 6,600 మంది విధులు నిర్వహిస్తున్నారు. గ్రేడ్-1 నుంచి గ్రేడ్-4 వరకు ఉన్న సీనియర్ పంచాయతీ సెక్రటరీలతో పాటు గ్రేడ్-5 కార్యదర్శులకు అధికారాలు కల్పించాలంటే ఇప్పుడున్న క్లస్టర్ వ్యవస్థలో పంచాయతీరాజ్‌శాఖ విడుదల చేసిన జిఒఎంఎస్ నెంబరు 84కు సవరణ తప్పనిసరని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం లోనైనా తమకు అధికారాలు కల్పించాలని గ్రేడ్-5 కార్యదర్శులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
పెదనందిపాడు బ్రాంచ్, శ్రీనిలయం, బాపట్ల రోడ్, పెదనందిపాడు,
గుంటూరు, ఆం.ప్ర-522235, ఫోన్: 08643-276627, 276400

స్వాధీనతా ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) ప్రకారం)

ఇందుమూలముగా, **బ్యాంక్ ఆఫ్ బరోడా, పెదనందిపాడు బ్రాంచ్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 9తో చదివే సదరు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి **రూ.22,50,905/- (అక్షరాలా ఇరవై రెండు లక్షల యాభై వేల తొమ్మిది వందల ఐదు రూపాయలు మాత్రమే)**+ వర్తించని వడ్డీ+ ఇతర చార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత : శ్రీమతి చుండూరు అనురాధ, భర్త : శివ నాగేశ్వర రావు,** 1-ఎ31, రాజుపాలెం, పెదనందిపాడు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522235, **సహ-ఋణగ్రహీత : శ్రీ చుండూరు శివ నాగేశ్వర రావు, తండ్రి: శ్రీ సుబ్రమణ్యం,** 1-ఎ31, రాజుపాలెం, పెదనందిపాడు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522235, వార్లను కోరుతూ **తేది.15.10.2022** న డిమాండ్ నోటీసు ను రిజిస్టర్ పోస్టు ద్వారా జారీచేసినారు.

ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారు మరియు సాదారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, రూల్ 9తో చదివే సదరు సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.04.01.2023 న స్వాధీనం** చేసుకున్నారు.

ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారు మరియు సాదారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైననూ **రూ.22,50,905/- (అక్షరాలా ఇరవై రెండు లక్షల యాభై వేల తొమ్మిది వందల ఐదు రూపాయలు మాత్రమే)**+ వర్తించని వడ్డీ+ ఇతర చార్జీలు మొ॥నవి **బ్యాంక్ ఆఫ్ బరోడా, పెదనందిపాడు బ్రాంచ్** వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారులకు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం.1 : గుంటూరు జిల్లా, పెదనందిపాడు మండలం, రాజుపాలెం గ్రామం, సమీప డోర్ నెం.1-70 వద్ద, డి.నెం.187తో ఉన్న 253.813 చ॥గ॥లు లేదా 212.22 చ॥మీ॥ల స్థలం అందుగల ఆర్‌సిసి రూఫ్ కలిగిన రెసిడెన్షియల్ భవనము శ్రీమతి చుండూరు అనురాధ గారి పేరున ఉన్నది. **హద్దులు : తూర్పు :** శాఖమూరి సాంబశివ రావు గారి సొంత ప్రహారి గోడ, **దక్షిణం :** గ్రామ పంచాయితీ బజార్, **పడమర :** గ్రామ పంచాయితీ బజార్, **ఉత్తరం :** శాఖమూరి కృష్ణారావు.

తేది : 04.01.2023
ప్రదేశం : పెదనందిపాడు

సం/-ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

సంపాదకీయం

గొంతు నొక్కొద్దు...

'ఆడలేక.. మద్దెల ఓడు' అన్నట్లు సభలు, ర్యాలీల్లో అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయడంలో విఫలమైన ప్రభుత్వం ఏకంగా వాటిని నిషేధించడానికి తెగబడింది. ఈ మేరకు కొత్త సంవత్సర ఆరంభంలోనే జారీ చేసిన ఒకటవ నెంబర్ జిఓ అత్యంత అప్రజాస్వామికమైనది. సభలను, ర్యాలీలను, రోడ్‌షోలకు జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, మున్సిపల్, పంచాయతీ రోడ్లు, వాటి మార్జిన్లలో అనుమతి ఇవ్వకూడదని అధికారులను ఆదేశించింది. ఇవన్నీ పోను ఇక మిగిలిందేమిటి? దీనికోసం ఎప్పుడో కాలం చెల్లిన బ్రిటిష్ పాలన నాటి పోలీస్ చట్టాన్ని దుమ్ముదులిపి వెలికి తీయడంతోనే సర్కారు ఆలోచన ఏమిటో స్పష్టమౌతోంది. ప్రజాస్వామ్యమంటేనే ప్రజాభిప్రాయం! ఏ రూపంలోనైనా దానికి కళ్లెం వేయడానికి, సంకెళ్లు వేయడానికి చేసే ప్రయత్నాలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తాయి. నిరంకుశత్వానికి బాటలు వేస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఈ కోవలోనిదే! రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 దేశ ప్రజలందరికీ వాక్ స్వాతంత్రం, భావ ప్రకటన స్వేచ్ఛలతో పాటు శాంతియుతంగా సమావేశమయ్యే హక్కును కూడా దేశ ప్రజలందరికీ దఖలు పరిచింది. నిరసన తెలియచేయడం కూడా దీనిలో భాగమే! దీని అములులో ఎటువంటి మినహాయింపులు, తారతమ్యాలు లేవు. ఏయే సందర్భాలలో సహేతుకమైన ఆంక్షలు విధించవచ్చో కూడా రాజ్యాంగం వివరించింది. రాష్ట్రంలో అటువంటి క్లిష్ట పరిస్థితులు లేవన్నది అందరికీ తెలిసిన విషయమే! అయినా, రాష్ట్ర ప్రభుత్వం ఒకటి, రెండు సంఘటనలను సాకుగా చూపి ప్రజల గొంతు నొక్కడానికి సిద్ధపడటం అమానుషం.

ఏయే కార్యక్రమాలను అనుమతించాలో, వేటికి తిరస్కరించాలో నిర్ణయించే హక్కు పోలీస్ అధికారులపై ప్రభుత్వం పెట్టింది. సాధ్యమైనంత మేరకు అనుమతివ్వకూడదని వీరికి దిశా నిర్దేశం చేసిన ప్రభుత్వమే అత్యంత అరుదైన సందర్భాల్లో మాత్రమే షరతులతో అనుమతి ఇయ్యవచ్చుని జిఓలో పేర్కొంది. ఈ అత్యంత అరుదైన సందర్భాలేమిటో అన్న దానిపై ఎటువంటి వివరణ లేదు. అంటే దానిని నిర్ణయించే హక్కు కూడా పోలీస్ అధికారులదే! సర్వాధికారాలను పోలీస్ వ్యవస్థకు కట్టబెట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత ప్రమాదకరం. ఈ విషయం ఇప్పటికే అనేక సందర్భాల్లో రుజువైంది. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ విశ్వసనీయత సైతం ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రస్తుత ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోలీసు వ్యవస్థపై చేసిన విమర్శలు కూడా ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. ప్రస్తుతం ఏ రోడ్లపైన అయితే రోడ్‌షోలు, ప్రదర్శనలు, సభలు నిషేధమంటూ జిఓ జారీ చేశారో ఆ రోడ్లపైన పాదయాత్ర చేయడం ద్వారానే ఆయన అధికారానికి బాటలు వేసుకున్నారన్నది జగమెరిగిన సత్యం!

నిజానికి ఈ నిషేధమేమి ఇప్పటికిప్పుడు ఊడిపడింది కాదు. సరళీకరణ ఆర్థిక విధానాల పేరిట దేశంలో తిష్టవేసి, ప్రజల కష్టాన్ని దోచుకుతింటున్న కార్పొరేట్ శక్తుల అజెండా ఇది! తమ దోపిడి విధానాల ఫలితంగా కష్టాల పాలయ్యే కార్మికులు, సాధారణ ప్రజల హక్కులను హరించడం, గొంతెత్తనీయకుండా చేయడం, తెగించి గొంతు విప్పినా ప్రజలందరి మద్దతు దొరకకుండా చూడటం వారి వ్యూహం. దీనిలో భాగంగానే నగరాలు, పట్టణాల్లో జరిగే ఆందోళనలు, నిరసనలను ధర్నా చౌక్‌లకు పరిమితం చేశారు. అప్పుడు చెప్పిన కారణం కూడా ప్రజల రాకపోకలకు ఆందోళనల వల్ల ఆటంకం కలుగుతున్నాయనే! సులభతర వాణిజ్యం పేరిట కేంద్ర ప్రభుత్వమూ ఈ విధానాలనే అమలు చేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తోంది! అటు కార్పొరేట్ శక్తులను, ఇటు కేంద్రాన్ని సంతృప్తిపరిచే చర్యల్లో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ చీకటి జిఓను తీసుకువచ్చింది. పాలకవర్గ పార్టీలు చేసే హడావిడి ఎలా ఉన్నప్పటికీ దీని వల్ల అసలు నష్టం సాధారణ ప్రజానీకానికే! అందుకే దీనిని తిప్పికొట్టడానికి కదలాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది! ఐక్యంగా ప్రతిఘటించి ప్రజాస్వామ్యాన్ని, ప్రజాతంత్ర హక్కులను కాపాడుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞతతో యోచించి అప్రజాస్వామిక జిఓను ఉపసంహరించుకోవాలి.

మహనీయుని మాట

స్వేచ్ఛ స్వాతంత్ర్యాలనేవి ప్రజాస్వామ్య దేశానికి ప్రాతిపదికలు

- అరిస్టాటిల్

విశ్లేషణ

ముగ్గురు సిఎంలు మారినా

అడుగు ముందుకు పడని కడప స్టీల్ ప్లాంట్

రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ కడప జిల్లాలో ప్రైవేట్ రంగంలో స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి జిందాల్ గ్రూపు సంస్థ అయిన జిందాల్ సౌత్ వెస్ట్ (జెఎస్‌డబ్ల్యు) స్టీల్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్‌ను 3295 ఎకరాల్లో జమ్మలమడుగు మండలం సున్నపు రాళ్ళపల్లి వద్ద నిర్మించనున్నారు. జెఎస్‌డబ్ల్యు స్టీల్ ..మొత్తం మూడు దశల్లో రూ.8,800 కోట్ల పెట్టుబడి పెట్టనున్నది. మొదటి దశలో రూ.3,300 కోట్లతో ఒక మిలియన్ టన్ను చొప్పున మొత్తం మూడు మిలియన్ టన్నుల సామర్థ్య స్థాపిత శక్తితో ప్లాంట్‌ను పూర్తి చేస్తామని ఈ సంస్థ హామీ ఇచ్చింది. మొత్తం మూడు మిలియన్ టన్నుల ప్లాంట్ వల్ల సుమారు 6500 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ జనవరిలోనే ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రభుత్వ రంగంలోనే కడప స్టీల్‌ప్లాంట్ నిర్మాణం జరగాలని దీర్ఘకాలంగా రాయలసీమ ప్రాంత ప్రజలు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర పునర్ విభజన చట్టం-2014లోని 13వ షెడ్యూల్‌లో ఆంధ్రరాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వమే నిర్మిస్తుందని పేర్కొన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చే ముందు రాష్ట్ర ప్రభుత్వమే నిర్మాణం చేపడుతుందని ప్రజలకు హామీ కూడా ఇచ్చారు. వీటన్నింటికి తిలోదకాలిచ్చి నేడు రాష్ట్ర ప్రభుత్వం జిందాల్ గ్రూపుతో ఒప్పందం చేసుకుంది. పైపెచ్చు కేంద్ర ప్రభుత్వం ఎపి రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న స్టీల్‌ప్లాంట్ నిర్మాణాన్ని ఉల్లంఘించటం వల్లే జెఎస్‌డబ్ల్యుతో ఒప్పందం చేసుకోవాల్సి వచ్చిందని ముఖ్యమంత్రి పేర్కొనడం రాయలసీమ ప్రజలకు తీవ్ర హానిచేయడమే.

డా॥ బి.గంగారావు

దశాబ్దిన్నర కాలం నుండి రకరకాల పరిణామాలతో నేడు కడప స్టీల్‌ప్లాంట్ నిర్మాణం, నిర్వహణ జెఎస్‌డబ్ల్యు పరమైంది. ఏకంగా ముగ్గురు ముఖ్యమంత్రులు దీనికి శంకుస్థాపన చేశారు. కానీ పరిశ్రమ ఒక్క అడుగూ ముందుకెళ్ళలేదు. ఇప్పుడు మరొకసారి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయబోతున్నారు. ఇది కూడా ఆచరణలోకి వస్తుందా? లేదా? వేచి చూడాల్సి ఉంది. తొలుత 2007లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 20మిలియన్ టన్నుల సామర్థ్యం స్టీల్‌ప్లాంట్‌కు పునాది రాయి వేశారు. ఈ పరిశ్రమ నిర్మాణానికి రూ.20వేల కోట్ల పెట్టుబడి బ్రాహ్మణిస్టీల్ పరిశ్రమ యాజమాన్యం పెడుతుందని చెప్పారు. కానీ ఇది ఆచరణకు నోచుకోలేదు. పైగా పరిశ్రమ నిర్మాణం చేపట్టక పోగా దీనికి ఓబులాపురం వద్ద కేటాయించిన గనుల నుండి ముడి ఇనుమును గాలి జనార్ధన్‌రెడ్డి సోదరులు కొల్లగొట్టి.. కోట్ల టన్నులు విదేశాలకు ఎగుమతి చేసి వేలకోట్ల రూపాయలు లాభాలను ఆర్జించారు.

2014లో అధికారం చేపట్టిన చంద్రబాబునాయుడు పదవీకాలం చివరిలో రాయలసీమ స్టీల్ అథారిటీ కార్పొరేషన్ లిమిటెడ్ పేరుతో మరొక పునాది రాయివేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి 2019 డిసెంబరులో ప్రస్తుత సున్నపురాళ్లపల్లిలోనే ప్రభుత్వ వనరులతోనే స్టీల్‌ప్లాంట్‌ను నిర్మిస్తామని శంకుస్థాపన చేశారు. మూడేళ్ల కాలంలో స్టీల్‌ప్లాంట్‌ను సాకారం చేస్తామని ఇది తన జీవితంలో అత్యంత కీలకమైన ఘట్టంగా నిలిచిపోతుందని, కడప జిల్లా ప్రజలు ఎన్నో ఏళ్లుగా కంటున్న కల నిజం కాబోతుందని ప్రకటించారు. దీనిని నెలకొల్పడం ద్వారా ఆర్థిక ఉపాధి రంగాన్ని తిరగరాస్తామని ఇలా... ఎన్నో మాటలన్నారు.

ఈ మాటలన్నీ నీటి మీద రాతలుగా మారిపోయాయి. ప్రభుత్వరంగంలో కడప స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి క్రమేణా తిలోదకాలిచ్చారు. లిబర్టీ స్టీల్ గ్రూపుతో స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి ఒప్పందం చేసుకున్నారు. అది దివాళా తీయడంతో ఎస్సార్ స్టీల్‌తో జాయింట్ వెంచర్ ప్రతిపాదనను ముందుకు తీసుకొచ్చారు. ఇలా రకరకాల వాగ్దానాలతో కాలయాపన చేసుకుంటూ నేడు జెఎస్‌డబ్ల్యు స్టీల్‌కి ధారదాత్తం చేశారు.

పునర్విభజన చట్టం హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం కడపలో పెట్టాల్సిన ప్రభుత్వ స్టీల్ పరిశ్రమపై రాష్ట్ర ప్రభుత్వం పోరాటం చేయకుండా ప్రైవేట్ స్టీల్ ప్లాంట్‌తో ఒప్పందం చేసుకోవడం రాయలసీమకే కాక మొత్తం ఆంధ్ర రాష్ట్రానికే ద్రోహం చేసినట్లయింది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం కూడా బిజెపితో అధికారం పంచుకొని విభజన చట్టంలో హామీలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీయలేదు. కడప స్టీల్‌ప్లాంట్ స్థాపనపైన మోడీ ప్రభుత్వం రకరకాల కమిటీలు, టాస్క్‌ఫోర్సులు వేసి తీవ్ర జాప్యం చేసింది. అయినా ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం బిజెపి ఎడల మెతక వైఖరే అవలంభించింది. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కూడా గత తెలుగుదేశం ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరిస్తున్నది. గడిచిన మూడున్నరేళ్లలో కడప స్టీల్‌ప్లాంట్ కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిచేయకుండా కేవలం విన్నపాలు, విజ్ఞప్తులకే పరిమితమైంది.

ఇటీవల పరిణామాలు చూస్తుంటే... ప్రభుత్వ రంగంలో కడప స్టీల్‌ప్లాంట్ నిర్మించాలనే డిమాండ్‌కు ముఖ్యమంత్రి తిలోదకాలి చ్చినట్లు కనిపిస్తున్నది. వారంక్రితం ముఖ్యమంత్రి విభజన చట్టంలోని హామీల అమలు కోసం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీతో జరిగిన భేటీలో కేంద్ర ప్రభుత్వం నిర్మించాల్సిన కడప స్టీల్‌ప్లాంట్ కోసం కనీస ప్రస్తావనే చేయలేదు. పై పెచ్చు జెఎస్‌డబ్ల్యు తో కడపలో ఏర్పాటు చేయబోతున్న ప్రైవేట్ స్టీల్‌ప్లాంట్‌కి జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్‌ఎండిసి) నుండి ముడి ఇనుప ఖనిజం సరఫరాకు అనుమతి ఇవ్వాలని వేడుకున్నారు. అంతేగాక అల్లూరి సీతారామరాజు (పాడేరు) జిల్లా గిరిజన ప్రాంతంలో అదానీ ఏర్పాటు చేయబోతున్న గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు అటవీ, పర్యావరణ అనుమతులు ఇవ్వాలని కూడా విజ్ఞప్తి చేశారు. అంటే కడప స్టీల్‌ప్లాంట్ కన్నా జెఎస్‌డబ్ల్యు స్టీల్, అదానీ సంస్థలే ముఖ్యమైనవిగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది.

రెండోవైపు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకునేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బిజెపిపై పదునుగా వ్యవహరించటంలేదు. రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి ముందుకు రావటంలేదు. అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేసి ప్రధాన మంత్రి వద్దకు రాయభారం నడపటానికి కూడా సిద్ధం కావటం లేదు. ఇటీవల నరేంద్రమోడీని విశాఖకు రప్పించి విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై మెత్తటి మాటలు తప్ప.. స్టీల్‌ప్లాంట్ అమ్మితే ఊరుకోబోమని తెగేసి చెప్పలేదు. ముఖ్యమంత్రి తాజా ఢిల్లీ పర్యటనలో కూడా కనీసం విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకంపై ప్రస్తావన కూడా ప్రధాని వద్ద చేయలేదు. పైపెచ్చు విశాఖ స్టీల్‌ప్లాంట్ భూముల్లో 4 వేల ఎకరాలు రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు కేటాయించమని కేంద్రాన్ని కోరినట్లు వార్తలొస్తున్నాయి. ఈ విధంగా బిజెపి ఎడల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ఈ అవకాశవాద వైఖరి తో విశాఖ స్టీల్‌ప్లాంట్‌కే కాక ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాలకూ తీవ్ర ప్రమాదం ఏర్పడింది.

> **"ప్రభుత్వ పెట్టుబడితో స్టీల్‌ప్లాంట్ల నిర్మాణం జరిగిన చోటల్లా ఆ ప్రాంత అభివృద్ధి కన్పిస్తుంది. ఒరిస్సాలోనిలో రూర్కేలా, చత్తీస్‌ఘడ్‌లో భిలాయి, జార్ఖండ్‌లో బొకారో, పశ్చిమబెంగాల్‌లో దుర్గాపూర్, ఆంధ్రాలో విశాఖపట్నం ..ఇలా అనేక చోట్ల ఏర్పాటు చేయబడ్డ ప్రభుత్వ స్టీల్‌ప్లాంట్లు వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి, దేశ ఆర్థిక వ్యవస్థకు రోల్‌మోడల్‌గా నిలిచాయి. దేశంలో ప్రయివేటు స్టీల్‌ప్లాంట్లు ఉన్న ఏ వెనుకబడిన ప్రాంతం కూడా అంతగా అభివృద్ధి కాలేదు.**

ఇప్పుడు ప్రైవేట్ జెఎస్‌డబ్ల్యు స్టీల్‌ప్లాంట్ రాయలసీమ ప్రాంత భవిష్యత్తును మార్చేస్తుందని, గట్టి పారిశ్రామిక పునాది ఏర్పాటయ్యి పెద్దఎత్తున అనుబంధ పరిశ్రమలు నెలకొల్పబడతాయని, తద్వారా లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందని ముఖ్యమంత్రి చెబుతున్నారు. ప్రైవేట్ స్టీల్‌ప్లాంట్ల వల్ల దేశంలో జరిగిన అభివృద్ధి నామమాత్రమే. విచ్చలవిడి శ్రామిక దోపిడికి అవి నిలయాలుగా ఉన్నాయి. సహజవనరులు కొల్లగొట్టబడుతున్నాయి.

జె.ఎస్.డబ్ల్యు స్టీల్ అభివృద్ధి బాగోతాన్ని పరిశీలిస్తే.. ఈ కంపెనీల వల్ల రేపు కడప ప్రాంతానికి ఎలాంటి అభివృద్ధి వస్తుందో అర్థం చేసుకోవచ్చు. భారత దేశంలో ప్రైవేట్ స్టీల్ ఉత్పత్తి కంపెనీల్లో టాటా తరువాత రెండో అతిపెద్ద స్టీల్ కంపెనీ ఇది. 2021 -22 ఆర్థిక సంవత్సరంలో దేశంలో 19 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి చేసింది. కర్ణాటకలో బళ్లారికి దగ్గరలో తోరణగల్లు వద్ద వున్న ప్లాంట్ అతిపెద్దది. దాదాపు 10వేల ఎకరాల్లో ఉంది. 1997లో ఉత్పత్తి ప్రారంభించింది. గతేడాది 12 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి చేసింది. ఇటీవల 18 మిలియన్ టన్నుల సామర్ధ్యానికి ఈ కంపెనీని విస్తరించారు. ఈ కంపెనీ వల్ల బళ్లారి, విజయనగర్ రీజియన్‌కు జరిగిన అభివృద్ధి చూస్తే చాలా నామమాత్రంగానే ఉంది. ఈ కంపెనీ చుట్టూ ఉన్న 43 గ్రామాలు ఎదుగుబొదుగూ లేకుండా ఉన్నాయి. అత్యధిక మంది కాంట్రాక్టు కార్మికులే. వేతనాలు అత్యంత ఘోరంగా, కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని దుస్థితిలో వున్నాయి.

ఉదాహరణకు 2021-22 ఆర్థిక సంవత్సరంలో మొత్తం జెఎస్‌డబ్ల్యు స్టీల్ యూనిట్లన్నీ కలిపి లక్షా 46వేల కోట్ల రూపాయల టర్నోవర్ సాధించాయి. ఆ ఏడాది మొత్తం కార్మికుల వేతనాలు, పిఎఫ్, ఇతర సంక్షేమంపై చేసిన వ్యయం కేవలం 3,493 కోట్ల రూపాయలు మాత్రమే. అంటే మొత్తం టర్నోవర్‌లో కేవలం 2.39శాతం మాత్రమే వేతనాలకు ఖర్చుచేసింది. అలాగే టాటా స్టీల్‌లో కూడా ఇదే పరిస్థితి. గతేడాది టాటాస్టీల్ 19 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి చేసి రూ.1,30,473 కోట్లు టర్నోవర్ సాధించింది. వేతనాలకు ఖర్చు చేసింది రూ.6,365 కోట్లు అనగా 4.87 శాతం మాత్రమే.

అదే ప్రభుత్వరంగ స్టీల్‌ప్లాంట్ కంపెనీ అయిన స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) లోని వివిధ యూనిట్లలో 62,181 మంది పర్మినెంట్, 62,040 మంది కాంట్రాక్టు కార్మికులు మొత్తం 1,24,221 మంది పనిచేస్తున్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 17.73 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తితో లక్షా 3వేల కోట్ల రూపాయలు టర్నోవర్ సాధించింది. వేతనాలకు రూ.12,846 కోట్లు చెల్లించింది. అంటే మొత్తం ఆదాయంలో 12.5 శాతం వేతనాలకు ఖర్చు చేసింది. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో కూడా ప్రస్తుతం 15వేల మంది పర్మినెంట్ కార్మికులతో పాటు మరో 16వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. గతేడాది 5.4 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తితో పాటు 28,215 కోట్ల రూపాయలు టర్నోవర్ సాధించింది. మొత్తం ఆదాయంలో 11.16 శాతం వేతనాలపై ఖర్చు చేసింది.

అంతేగాక ప్రభుత్వ పెట్టుబడితో స్టీల్‌ప్లాంట్ల నిర్మాణం జరిగిన చోటల్లా ఆ ప్రాంత అభివృద్ధి కన్పిస్తుంది. ఒరిస్సాలోనిలో రూర్కేలా, చత్తీస్‌ఘడ్‌లో భిలాయి, జార్ఖండ్‌లో బొకారో, పశ్చిమబెంగాల్‌లో దుర్గాపూర్, ఆంధ్రాలో విశాఖపట్నం ..ఇలా అనేక చోట్ల ఏర్పాటు చేయబడ్డ ప్రభుత్వ స్టీల్‌ప్లాంట్లు వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి, దేశ ఆర్థిక వ్యవస్థకు రోల్‌మోడల్‌గా నిలిచాయి. దేశంలో ప్రయివేటు స్టీల్‌ప్లాంట్లు ఉన్న ఏ వెనుకబడిన ప్రాంతం కూడా అంతగా అభివృద్ధి కాలేదు.

కనుక ప్రయివేటు కడప స్టీల్‌ప్లాంట్ వల్ల ఆ ప్రాంతానికి జరిగే ప్రయోజనం నామమాత్రమే!.జెఎస్ డబ్ల్యు స్టీల్ రాయలసీమ ప్రాంత భవిష్యత్ మార్చేస్తుందని ముఖ్యమంత్రి ప్రచారం చేస్తున్నట్లు ఆ ప్రాంత అభివృద్ధి జరగదు. ప్రభుత్వరంగంలో స్టీల్‌ప్లాంట్ వస్తే పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆర్థిక పరిపుష్టి కల్గించే, ఉన్నతమైన జీవితాలను అందించే వేతనాలు ఉంటాయి. సామాజిక వ్యవస్థలో ఆదాయ పున:పంపిణీ జరుగుతుంది. దీని ఆధారంగా అనుబంధ పరిశ్రమలు, సేవారంగం విస్తరిస్తాయి. ప్రాంతాలు, ప్రజల మధ్య అసమానతలు తగ్గుతాయి. అందువల్ల కడప స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో నిర్మించడం ద్వారానే రాయలసీమ అభివృద్ధికి బాటలు పడతాయి. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మెతక వైఖరిని విడనాడి విభజన చట్టం హామీ అయిన కడప స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వరంగంలో సత్వరం నిర్మించేందుకు బిజెపి సర్కార్‌పై పోరాటానికి సిద్ధంకావాలి. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడంతోపాటు విభజన చట్టంలోని దుగ్గరాజుపట్నం పోర్టు, విశాఖ రైల్వేజోన్ తదితర హామీలన్నీ సాధించేందుకు బిజెపికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టాలి. బిజెపితో మెతకవైఖరి అవలంభిస్తున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు తమ అవకాశవాద దివాళాకోరు రాజకీయ విధానాన్ని విడనాడి బిజెపి యెడల నికరంగా పోరాడేందుకు సిద్ధం కావాలి. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించాలి.

/9490098792/

సెటైర్

కార్చిచ్చుతో వ్యవహారం సుమా!

సుబ్రమణ్యం

ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ మామూలుగానే కోలాహలంగా ఉంటుంది. కానీ ఈ రోజు మరీ మరీ అతి కోలాహలంగా ఉంది. ఒక్కో వ్యాన్‌లో డజను, అర డజను మందిని చొప్పున తెచ్చి పడేస్తున్నారు. పైకి తిట్టుకోలేక, లోలోపలే సణుక్కుంటూ వచ్చిన వాళ్ల పేర్లు, చిరునామాలు రాసుకుంటున్నారు ఇద్దరు కానిస్టేబుళ్లు. మొత్తానికి అక్కడ అందరి కంటే పోలీసులకే బాధ ఎక్కువగా ఉన్నట్టుంది.

" నీదే కేసు " ? అని సుబ్బారావు పక్కనున్న అప్పారావుని అడిగేడు. " ఉచిత యోగా శిక్షణ ఇస్తున్నాం, అందరూ రండి అని అహ్వానిస్తూ మా యోగా సెంటర్ నుంచి పదిమందిమి వలంటీర్లం కరపత్రాలు పంచుతున్నాం. ఇంతలో పోలీసు వ్యాను వచ్చింది. మమ్మల్ని ఎక్కించీసేరు. ఎందుకో, ఏమిటో తెలియదు. బహుశా సిఎం సభకు జనాలు చాల్లేదేమో, అందుకని పట్టుకుపోతున్నారేమో అనుకున్నాం. ఇదిగో, ఇక్కడ తెచ్చి పడీసేరు." అని అప్పారావు వివరిస్తున్నాడు. ఇంతలో పక్కనున్న ఓ ముసలాయన కల్పించుకున్నాడు. " మిమ్మల్ని ఇప్పుడు తెచ్చేరు. మమ్మల్ని తెల్లారకుండానే తెచ్చి పడీసేరు." అన్నాడు. "ఎందుకు సార్ ?" అడిగేడు సుబ్బారావు." ధనుర్మాసం కదా, తెల్లారకుండా నగర సంకీర్తన చేయడం మా భజన సమాజం ప్రతీ ఏడూ చేస్తూంటుంది. మరి ఈ పోలీసులకేమైందో, మమ్మల్ని వ్యాన్‌లో ఎక్కించి ఇక్కడకి తెచ్చేరు. అప్పటికీ మెల్లిగా పాడుకుందామర్రా అని మొత్తుకుంటూనేవున్నాను. ఇదిగో, మా వీరాస్వామి వీరభక్తితో రెండు, మూడు గొంతుకలతో ఘాట్టిగా రామనామము రామనామము రమ్యమైనది రామనామము అనగానే వచ్చేరు వీళ్లు " అని ఆ ముసలాయన గాభరాగా.

"మేము ప్రభువు శాంతి ప్రవచనాలను ప్రకటించుచూవుంటే ఈ రక్షకభటులు మమ్మల్ని ఇచ్చటకు తెచ్చితిరి. ఓ తండ్రీ ! వీరేమి చేయుచున్నారో వీరికి తెలియదు, వీరిని క్షమింపుడీ, మమ్మల్ని విడుదల చేయించుడీ " అని అందుకున్నాడు ఫాదర్ మరియదాసు.

లోపల సిఐ రూమ్‌లో మెల్లిగానే మాట్లాడుతున్నాననుకుని గట్టిగా అరుస్తున్నాడు సిఐ. " టూ టౌన్ లోనూ ఇలాగే ఉందిట. ఈ గవర్నమెంటుకి పనీ పాటూ లేదేమో. తలా, తోకా లేని జీవోలు తేవడం, వాటిని అమలు చేయడానికి మా తల ప్రాణాలు తోకకి రావడం" అంటున్నాడు.

షేక్ ఆలీ టీ కొట్టు సెంటర్ ఆ ఏరియాకే ఫేమస్. అక్కడ ఎప్పుడూ సందడిగా ఉంటుంది. అక్కడికొచ్చి టీ తాగడం దాదాపు అందరికీ ఆనవాయితీ. మామూలుగానే వచ్చేడు పచ్చులరావు అక్కడికి. పార్టీలు వేరైనా, షేక్ ఆలీ టీ మాత్రం అందరికీ మహా ఇష్టం. అందుచేత అక్కడికొచ్చినవాళ్లెవ్వరూ పోట్లాడుకోరు. మర్యాదపూర్వకంగానే అభిప్రాయాలు ప్రకటిస్తారు. అసెంబ్లీలో తన్నుకునేవాళ్లంతా ..షేక్ ఆలీ టీ తాగితే సభా మర్యాదను కాపాడడం తేలిక అని అక్కడి మేధావుల అభిప్రాయం. " ఇదేటిది ? పున్నేనికి పోతే పాపం ఎదురైనట్టు అయింది మావోడికి ? ఇదేటి కర్మరా బాబూ అని అందరవూ కలిసి దుక్కపడ్డానికి (దుఃఖ పడడానికి) ఎల్తే అదేటి కరమవో గాని ముగ్గురు సచ్చిపోనారు. ఆ ముందురోజు గావోలు ఆరుగురో, మరెంతమందో కాలవలో బడి సచ్చిపోనారు. ఇప్పుడది సాల దన్నట్టు మావోళ్లమీద కేసులెడతన్నారు. సిస్సీ! పనికిమాలిన పాలన!" అంటున్నాడు పచ్చులరావు.

"ఇలా ప్రజల హక్కుల్ని కాలరాసే చట్టాలు చేయడం దుర్మార్గం. ప్రజాస్వామ్యవాదులంతా తీవ్రంగా ఖండించాలి" అంటున్నాడు అరుణకుమార్ . ఆ కుర్రాడు ఈ మధ్యనే కొత్తగా కమ్యూనిస్టు అయాడు. ఆ పక్కనే ఉన్న సామాన్యరావు "బాబూ! పెజాస్వామ్య వాదులంతే ఎవులు బాబూ? ఆలెక్కడుంతారు ? ఆలెందుకు కండించాల? మావు ఎందుకు ఆ పని సెయ్యకూడదు ?" అని అరుణకుమార్‌ని అడిగేడు. అప్పుడు అరుణకుమార్ తమాయించుకుని "మనమంతా ప్రజాస్వామ్యవాదులమే. మనమందరమూ ఖండించాలి" అని క్లారిఫికేషన్ ఇచ్చేడు. "అదిగదీ, అలగ సెప్పు మాకు అరదం అయేలాగ" అని మెచ్చుకున్నాడు సామాన్యరావు. తన కొట్టుముందు జనం రద్దీ గనుక పెరిగితే తన కొట్టునే మూయించేస్తారేమో అని మరోపక్క కంగారు పడుతున్నాడు షేక్ ఆలీ. కంగారు తగ్గదు, వ్యాపారం మానుకోలేడు. అదీ అతడి సంకట పరిస్థితి. ఈలోపే అక్కడికొచ్చేడు నవరత్నారావు. అక్కడ జరుగుతున్న చర్చను ఫాలో అయేడు. అందరూ తమ నేత తీసుకున్న నిర్ణయాన్ని, జారీ చేసిన జివోని గురించే తిట్టుకుంటున్నట్టు గ్రహించేడు. లోలోపల కొంత గాభరా పడ్డాడు. కానీ తమాయించుకుని " మావోడెవుడను కున్నావు ? ఎలాటోడనుకున్నావు? కడగమృగం లాటోడు. మరంచేతనే ఇలాటి జివో తెచ్చేడు " అని సగర్వంగా ప్రకటించేడు. " ఓరదేటి పోలికరా ? మీ నాయకుడిని మృగంతో పోలుస్తావేటిరా ?" అని సామాన్యరావు అడిగేడు. " మరదే ఇసయం. నీ బోటి సామాన్యులకి అరదం కాదంతే. కడగమృగం ఏటి సేత్తాది? ఆకులలమలే తింటాది. కానీ అడివిలో పెమాదం వొస్తే ముందుండేది ఆ కడగ మృగమే. టివీలో నిన్న రాతిరే జంతువుల చానెల్లో సూయిస్సేను గదా నేను ? అందుకే నాకరదమైపోనాది మావోడు సేసిన పని ఎనక రగస్యం." అని మరింత గర్వంగా చెప్పేడు నవరత్నారావు.

"ఒరి! నీకింతకీ ఏటరదమైనాదిరా ?" అని రెట్టించేడు సామాన్యరావు. "ఐతే మరి ఇనుకో. అడివికి పెమాదం ఎక్కడినుంచొత్తాది? " అని నవరత్నారావు అంటూండగానే అరుణకుమార్ "అడివికి కార్పొరేట్ల మితిమీరిన ధనదాహం వల్లనే ప్రమాదం వస్తుంది" అని జోక్యం చేసుకోబోయేడు. "బాబూ! నివ్వు కాసేపు పల్లకో. ఆడిని సెప్పనీ. ఆర్డరేసింది ఆల్ల నాయకుడే కదా . ముందు ఆడిని సెప్పనీ" అని వారించేడు సామాన్యరావు. మళ్ళీ నవరత్నారావు అందుకున్నాడు. " అడివికి కార్చిచ్చు నుంచి వస్తది పెమాదం. అప్పుడు తతిమ్మా జంతువులన్నీ లగెత్తుతాయి. కానీ మన కడగ మృగం అలా కాదు. ఇంకా కార్చిచ్చు పెద్దదవకమునుపే, చిన్న చిన్న మంటలుగా ఉన్నప్పుడే గబుక్కున ఆడికెల్లిపోయి కాల్లతో దానిని తొక్కేసి ఆరిపేత్తాది. మావోడూ అంతే. ఎక్కడా జనాలలో చిచ్చు తలెత్తనివ్వడు. అది పెద్దది కాకుండానే దానిని ఎలాగో ఒకలాగ ఆరిపేత్తాడు. అప్పుడు అంతా పెశాంతంగా ఉంటాది కదా. నవరత్నాలూ బెమ్మాండంగా వచ్చేత్తాయి కదా ! ఆ ఎర్రచొక్కాలోల్లు ఎప్పుడూ రోడ్లమీదకొచ్చి గొడవలు సేత్తూనేవుంటారు. మనలో మాట! అలు సెప్తున్నవన్నీ మన మంచికేననుకో. కానీ మావోడు ఎన్నని సేయగలడు సెప్పు? అటు అదానీని, అంబానీని సూసుకోవాల, ఇటు తన పారిటీ ఎమ్మెల్యేలనీ సూసుకోవాల, మజ్జెలో మోడీగోరికి కోపం రాకుండా కాసుకోవాల, అటు పచ్చసొక్కాలవాల్లనీ ఓ ఆటాడించాల, గబ్బర్‌సింగ్‌కీ అత్తారిల్లు సూపించాల. మరి ఇన్ని పనులు జరగాలంటే అంతా పెశాంతంగా ఉండాల. అంటే ఎక్కడా అల్లర్లు జరగకూడదు. అందుకే ఆ ఎర్రసొక్కాలవోల్లని ఎంబడెంబడే వేనులెక్కించేత్తూంటారు. ఆల్లని మాటాడని య్యరు. ఆల్లు గనుక పూరాగా మాటాడితే మావోడి కొంప మునిగిపోద్ది. అదిగది, అదన్నమాట సంగతి. అందుకే మొన్న ఆ జివో తెచ్చేడు మావోడు. " అని నవరత్నారావు వివరించేడు. " మరెవ్వర్నీ మాటాడనివ్వకపోతే ఎలాగరా ? ఇది ఊరా ? అడివా ?" అని సామాన్యరావు అడిగేడు. " ఇది ఊరైతే మావోడు కింగు. అడివే అయితే మావోడు కడగమృగం." అన్నాడు నవరత్నారావు.

అంతవరకూ ఆ పక్కనే కూచుని వీళ్ల మాటలు వింటున్న సత్యారావు అప్పుడు నోరిప్పేడు. "ఓ నవరత్నం ! అడివిలో చిన్న, చితక మంటలు లేచినప్పుడు ఖడ్గమృగం తన కాళ్ళతో ఆ మంటలని ఆర్పేస్తుంది. దానికి బేసిక్‌గా మంట అంటే భయం. అది పెరిగి పెద్దదైతే దానికి దూరంగా వేగంగా పరిగెత్తలేదు కనకనే చిన్నగా ఉన్నప్పుడే ఆర్పేస్తుంది. అదే కార్చిచ్చు చెలరేగితే? అప్పుడు దానిలో పడి భస్మం అయిపోవడమే తప్ప ఖడ్గమృగానికి మరో దారి లేదు. నీకు కార్చిచ్చు అంటే తెలియదు. నీ నాయకుడికి ప్రజాస్వామ్యం అంటే తెలియదు. అదీ అసలు సమస్య" అని లేచి షాపు బైటికి నడిచేడు. " ఇదీ సత్యం" అన్నాడు సామాన్యరావు.

జనవాక్యం

పెద్దనోట్ల రద్దు లక్ష్యం నెరవేరిందా ?

2016 నవంబర్ 8 న ప్రధాని ప్రకటించిన పెద్ద నోట్ల రద్దుపై వ్యాజ్యాలను విన్న అత్యున్నత న్యాయస్థానం ఆ ప్రక్రియలో ప్రభుత్వం పరిధి మీర లేదని, అంతా పద్దతి ప్రకారమే జరిగిందని తీర్పు వెలువరించింది. ఒక న్యాయమూర్తి మాత్రం నోట్ల రద్దు ప్రతిపాదన రిజర్వు బ్యాంకు నుండి కాకుండా కేంద్రం నుండి రావడాన్ని, ప్రకటించే ముందు పార్లమెంట్‌ని విశ్వాసంలోకి తీసుకోకపోవడాన్ని తప్పు పట్టారు. భిన్న వాదనల్ని పక్కకు పెట్టి నిష్పక్షపాతంగా చూస్తే పెద్ద నోట్ల రద్దు ప్రకటించక ముందు ప్రభుత్వం ఇంకొంత జాగ్రత్త వహించి అన్నికోణాల్లో అలోచించి వుంటే బాగుండేది. తీవ్రంగా నష్టపోయిన అసంఘటిత ఆర్థికవ్యవస్థకు దెబ్బ తక్కువ తగిలేది. జనజీవనం, సామాన్యుల నగదు లావాదేవీలు కుదుపు నుండి తొందరగా కోలుకొనేవి. వెరసి ఆర్థిక వ్యవస్థకు లాభం జరిగేది. పెద్ద నోట్ల రద్దు వల్ల ఒనగూడే ప్రయోజనాలు ఇవి అంటూ ప్రధాని ఏవైతే చెప్పారో (నల్లధనం తగ్గుదల, నకిలీ నోట్ల నివారణ ,తీవ్రవాదులకు ఫండింగ్) వాటిలో ఎన్ని సాధ్యమయ్యాయో ఇప్పటికీ లెక్కలు లేవు. అధ్యయనం చేసి ఆ గణాంకాల్ని వెలికితీస్తే గానీ అసలు వాస్తవం బోధపడదు. నిర్ణయం చట్టబద్ధమే కావొచ్చు కానీ ఫలితం ఏమిటి అన్నది ప్రధానం. ఔషధం సరియైనదా, కాదా, సరియైనదే అయినా వికటించిందా, లేక అనుకున్న ప్రభావం చూపిందా అన్నదే గీటురాయి.

- డా. డి.వి.జి.శంకర రావు , మాజీ ఎంపీ, పార్వతీపురం. 94408 36931.

బ్రిటన్‌లో కదంతొక్కిన రైల్వే కార్మికులు

- ఉధృతంగా కొనసాగుతున్న సమ్మె
- మంగళవారం నుండి ఐదు రోజుల కార్యాచరణ

లండన్ : నూతన సంవత్సరం ఆరంభంలోనే బ్రిటన్‌లో పోరాటసూరీడు పొద్దుపొడిచాడు. వేతనాల పెంపు తదితర డిమాండ్లతో ఇప్పటికే ఉద్యమబాట పట్టిన రైల్వే కార్మికులు మంగళవారం నుంచి సమ్మెకు దిగారు. ఐదురోజుల కార్యచరణను ప్రకటించారు. దాదాపు అన్ని స్టేషన్లలోనూ కార్మికులు ఆందోళనలు చేపట్టారు. పండుగ సీజన్ నేపథ్యంలో రైల్వే సమ్మెతో ప్రయాణాలకు ఇబ్బందులు ఎదురౌతున్నా ప్రజానీకం రైల్వే ఉద్యోగులకు మద్దతుగా నిలిచి పలుచోట్ల ఆందోళనల్లో పాల్గొని సంఫీుభావం తెలియజేస్తున్నారు. దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేని రీతిలో రెండంకెలకు ద్రవ్యోల్బణం చేరిన పరిస్థితుల్లో వేతనాలను పెంచాలని రైల్వే ఉద్యోగులు వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు, ఉద్యోగులు సమ్మె బాట పడుతున్నారు. సాధారణంగా లండన్ రైల్వే స్టేషన్లు చాలా రద్దీగా, హడావిడిగా వుంటాయి. కానీ మంగళవారం నుంచీ అవన్నీ బోసిపోయి కనిపించాయి. ప్రయాణ షెడ్యూల్లో మార్పులు చేసుకోవాల్సిందిగా బ్రిటన్ రైల్వే సర్వీసులను నిర్వహించే నెట్‌వర్క్ రైల్ ఇప్పటికే ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని ప్రాంతాల్లో ఆదివారం వరకు గణనీయంగా రైలు సర్వీసులు తగ్గుతాయని, మరికొన్ని చోట్ల అసలు సర్వీసులే నడవవని తెలిపింది. మంగళవారం నుండి ఐదు రోజుల పాటు సాగే ఈ సమ్మె కార్యాచరణలో 48 గంటల సమ్మెలు రెండు వున్నాయి. ఆర్ఎంటి యూనియన్ సభ్యులు దాదాపు 40వేల మంది ఈ 48గంటల సమ్మెలకు దిగారు. అస్లీఫ్ యూనియన్ గురువారం సమ్మె జరపనుంది. ఇదిలా వుండగా, చర్చలకు రావాల్సిందిగా రవాణా మంత్రి మార్క్ హార్పర్, రైల్వే యూనియన్లను కోరారు. ఈ వారంలో సమ్మెకు దిగాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయి. దీనివల్ల రైల్వే పరిశ్రమ తీవ్రంగా దెబ్బ తింటుందని, అందులో పనిచేసే ప్రజల ప్రయోజనాలు దెబ్బ తింటాయని మంత్రి మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. అయితే చర్చలను అడ్డం కొట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందంటూ ఆర్ఎంటి ప్రధాన కార్యదర్శి మైక్ లించ్ విమర్శించారు. కాగా మంత్రి హార్పర్ ఈ విమర్శలను తోసిపుచ్చారు.



ఉద్యోగుల సమ్మెతో బోసిపోయిన లండన్ రైల్వే స్టేషన్

ఫేక్ జాబ్స్‌తో మోసపోతున్న నిరుద్యోగులు

- రాష్ట్రాల్లో నష్టపోయిన 50 వేల మంది
- 2020 తర్వాత పెరిగిన మోసాలు
- విదేశాల్లో ఉద్యోగాలంటూ అక్రమంగా లావోస్, మయన్మార్‌కు తరలింపు
- దేశంలో నిరుద్యోగ సమస్యకు ప్రత్యక్ష నిదర్శనం : రాజకీయ విశ్లేషకులు

దేశంలో ప్రతి కుటుంబాన్ని వేధిస్తున్న సమస్య..నిరుద్యోగం. దినపత్రికల్లో ఒక చిన్న ప్రకటన కనిపిస్తే.. కొన్ని లక్షల దరఖాస్తులు వస్తున్నాయి. పలు వెబ్‌సైట్స్‌లో ఉద్యోగాల కోసం వెదుకులాట తీవ్రమైంది. అభ్యర్థుల ఆతృతను ఆసరాగా చేసుకొని ఫేక్ జాబ్ రాకెట్ చెలరేగిపోతున్నది. శిక్షణ పేరుతో అభ్యర్థుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేసి..మోసం చేసిన ఘటనలు అనేకం వెలుగుచూస్తున్నాయి. ఇలాంటిదే ఒడిషాలో ఇటీవల పోలీసులు బట్టబయలు చేశారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రస్థాయిలో ఉందనడానికి ఈ ఘటనలు ఒక నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

న్యూఢిల్లీ : జాబ్ రాకెట్ మోసగాళ్లలో పెద్ద పెద్ద ఇంజనీర్లున్నారు. ఇంటర్నెట్ టెక్నాలజీలో గట్టి పట్టున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన కొంతమంది ఒక గ్రూప్‌గా ఏర్పడి దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో 'జాబ్ స్కాం'లకు పాల్పడుతున్నారు. ఆకర్షణీయమైన పేర్లతో ఎంప్లాయ్‌మెంట్ వెబ్‌సైట్స్‌ను రూపొందిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా వెబ్‌సైట్ డెవలపర్స్‌ను నియమిస్తున్నారు. ఒక కోర్ గ్రూప్‌ను ఏర్పాటుచేసి, వారికి సహాయకులుగా 50 కాల్‌సెంటర్ ఉద్యోగుల్ని ఏర్పాటుచేస్తున్నారు. విచారణలో వీరిని పట్టుకోగా ఉత్తరప్రదేశ్‌లోని జమల్‌పూర్, అలీఘర్ ప్రాంతాలకు చెందినవారని ఒడిషా సీనియర్ పోలీస్ అధికారి నారాయన్ పంకజ్ ఇటీవల మీడియాకు వెల్లడించారు. ఈ రాకెట్ బారిన పడిన అభ్యర్థులు శిక్షణ, ఓరియెంటేషన్ ప్రోగ్రాం నిమిత్తం రూ.70వేలు చెల్లించారని తెలిసింది. రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.3వేలు చెల్లించారు. శిక్షణ కోసం ఎప్పుడు పిలుస్తారా? అని అభ్యర్థులు వేచిచూసి..చూసి..చివరికి మోసపోయామని గ్రహించారు. పోలీసుల్ని ఆశ్రయించే వారి సంఖ్య పెరగుతోంది. గుజరాత్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒడిషాలలో జాబ్ స్కాంపై పోలీసు కేసులు నమోదయ్యాయి. విచిత్రం ఏంటంటే ఈ ఐదు రాష్ట్రాల్లో మోసాలకు పాల్పడిన జాబ్ రాకెట్ ఒక్కటే.

- ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం పరిస్థితులు మెల్ల మెల్లగా విస్తరిస్తున్నాయి. దాంతో పలు కంపెనీలు కొత్త నియామకాలకు ఫులిస్టాప్ పెట్టింది.
- భారతదేశ కార్మికరంగంపైనా మాంద్యం ప్రభావం తీవ్రస్థాయిలో ఉండబోతోందని అంచనాలు వెలువడుతున్నాయి.
- 2020లో 15-29ఏండ్ల మధ్య ఉన్న యువకులు ఉద్యోగాలు కోల్పోవటమేగాక, తిరిగి పొందలేదని ఒక సర్వే చెప్పింది.

ఏకంగా రైల్వే స్టేషన్‌లో నియామకం

ఇలాంటిదే మరో మోసం (జాబ్ స్కాం) డిసెంబర్‌లో బయట పడింది. ఈ ఘటనను బీబీసీ రిపోర్ట్ చేసింది. మోసగాళ్లు ఏకంగా రైల్వే టికెట్ ఎగ్జామినర్ ఉద్యోగాల్ని భర్తీ చేశారు. రైల్వే శాఖలో ట్రాఫిక్ అసిస్టెంట్, క్లర్క్..మొదలైన ఉద్యోగాల్ని భర్తీ చేస్తామంటూ నిరుద్యోగ అభ్యర్థులెంతో మందిని మోసం చేశారు. ఒక్కో అభ్యర్థి నుంచి రూ.2లక్షల నుంచి రూ.24 లక్షల వరకు వసూలు చేసినట్టు బీబీసీ వార్తాకథనం పేర్కొన్నది. ఒక నెల రోజులపాటు కొంతమందిని ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో టికెట్ ఎగ్జామినర్‌గా నియమించినట్టు కూడా తెలిసింది. జాబ్ స్కాం రాకెట్స్ నడుపుతున్న అసలు వ్యక్తులు దేశం బయట ఉన్నారని పోలీసుల విచారణలో తేలింది. దుబాయ్, బ్యాంకాక్‌లలో ఉంటూ, తమ ఏజెంట్లను భారత్‌లో నియమించుకొని జాబ్ స్కాంలకు పాల్పడుతున్నట్టు పోలీసులు చెబుతున్నారు.

అక్రమంగా విదేశాలకు

విదేశాల్లో మంచి మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ జరిగే మోసాలకు అడ్డుఅదుపు ఉండటం లేదు. వివిధ రకాల ఎంప్లాయ్‌మెంట్ వెబ్‌సైట్స్ నడుపుతున్న వ్యక్తులు అభ్యర్థులను అక్రమంగా మయన్మార్, థాయిలాండ్‌కు తరలిస్తున్నారు. లావోస్, కంబోడియాలకు వెళ్లాక సైబర్ క్రైం నేరాల కింద అరెస్టు అవుతున్నారు. భారత్‌లో నిరుద్యోగ సమస్య తీవ్రస్థాయిలో ఉండటమే ఈ జాబ్ స్కాంలకు కారణమవుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు రంగంలో నియామకాలు లేకపోవటం సమస్య తీవ్రతను మరింత పెంచిందన్నారు. నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో జాబ్ స్కాంలు ఎక్కువగా జరుగుతున్నాయని సమాచారం.

నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న రాష్ట్రాలు (సీఎంఐఈ డిసెంబర్ సర్వే)

రాష్ట్రం	నిరుద్యోగరేటు
హర్యానా	37.4శాతం
రాజస్థాన్	28.5శాతం
ఢిల్లీ	20.8శాతం
బీహార్	19.1శాతం
జార్ఖండ్	18శాతం
జమ్మూకాశ్మీర్	14.8శాతం
త్రిపుర	14.3శాతం
సిక్కిం	13.6శాతం
గోవా	9.9శాతం
ఆంధ్రప్రదేశ్	7.7శాతం

ప్రకటన

రైతులకు మరియు వ్యవసాయ శాఖా వారికి **Cropvin Agri Pvt. Ltd.,** వారు దిగువ తెలిపిన **100%** నీటిలో కరిగే మిశ్రమ న.భా.పో. ఎరువులు దిగుమతి చేసుకొని అమ్మబడును. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ గెజిట్ ఆర్డర్ నెం. **2900 (E) తేదీ 24 అక్టోబర్ 2015** నిబంధనలకు లోబడి త్వరలో అమ్మకము చేయదలచుకున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.

13:40:13	13:05:26
19:11:11	16:08:24
24:24:00	23:00:23
20:20:20	16:44:00
14:35:14	10:26:26
12:44:00	18:46:00
19:19:19	0:40:40+6%ZN

11:11:08-ZN+B Potassium Schoenite (KMS) 06:00:18+Ca+Mg+B

మరిన్ని వివరాలు కొరకు ఫోన్ నెం.+914042008509.
Email:info@cropvinagri.com

ఇద్దరు అధికారుల హాజరు ఉత్తర్వులపై స్టే విధించిన బెంచ్

ప్రజాశక్తి, అమరావతి

వైద్య సేవల మౌలిక సదుపాయాల అభివద్ధి సంస్థ (ఎపిఎంఎస్ఐడిసి) చేసిన బిల్లుల చెల్లింపు విషయంలో సింగిల్ జడ్జి ఆర్డర్‌ను డివిజన్ బెంచ్ స్టే విధించింది. వైద్య పరికరాలు, ఫర్నీచర్ సరఫరా చేసినందుకు రూ.3.05 కోట్ల చెల్లింపుల వ్యవహారంలో ఆ సంస్థ వైస్ చైర్మన్, నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) డైరెక్టర్లు వ్యక్తిగతంగా హాజరుకావాలని సింగిల్ జడ్జి ఉత్తర్వులను నిలిపివేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ డివిఎస్ఎస్ సోమయాజుల ధర్మాసనం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. రూ.3.05 కోట్లను ఎపిఎంఎస్ఐడిసి చెల్లించడం లేదని పంజాబ్‌కు చెందిన ఆర్మీ సర్జికల్ వర్క్స్ హైకోర్టులో రిట్ దాఖలు చేసింది. దీనిపై వివరణ ఇచ్చేందుకు ఈ నెల 5న స్వయంగా తమ ఎదుట హాజరు కావాలని ఏపీఎంఎస్ఐడీసీ వైస్‌చైర్మన్, నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్‌లను సింగిల్ జడ్జి దేవానంద్ ఆదేశించారు. దీనిని సవాల్ చేస్తూ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి, ఎపిఎంఎస్ఐడిసి వైస్ చైర్మన్, నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్‌లు అప్పీల్ పిటిషన్లు దాఖలు చేశారు. సింగిల్ జడ్జి ఆర్డర్‌పై స్టే విధించిన బెంచ్ విచారణను ఫిబ్రవరి 1కి వాయిదా వేసింది.

సుబ్రహ్మణ్యం హత్య కేసుపై సిబిఐ దర్యాప్తుకు హైకోర్టు నో

ప్రజాశక్తి, అమరావతి

ఎమ్మెల్సీ అనంతబాబు ప్రధాన నిందితుడిగా ఉన్న సుబ్రహ్మణ్యం హత్య కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ(సిబిఐ)కి అప్పగించాలన్న పిటిషన్‌ను హైకోర్టు బుధవారంనాడు తోసిపుచ్చింది. సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు నూకరత్నం, సత్యనారాయణ ఈ పిటిషన్ దాఖలు చేశారు. సిసి ఫుటేజీకి సబంధించి ఫోరెన్సిక్ నివేదికను 15 రోజుల్లో తెప్పించి కేసు దర్యాప్తు పూర్తి చేయాలని, మూడు నెలల్లో తుది చార్జిషీట్ దాఖలు చేయాలని జస్టిస్ రావు రఘునందన్‌రావు బుధవారం తీర్పు చెప్పారు. సుబ్రహ్మణ్యం హత్యపై అనేక అనుమానాలు ఉన్నాయని పిటిషనర్ లాయర్ జె శ్రవణ్‌కుమార్ వాదించారు. ఎమ్మెల్సీ భార్యను పోలీసులు ప్రశ్నించలేదన్నారు. పోలీసుల దర్యాప్తుపై అనుమానాలు అవసరం లేదని ప్రభుత్వ ప్లీడర్ మహేశ్వరరెడ్డి చెప్పారు. ఫోరెన్సిక్ లేబొరేటరీ నుంచి సీసీ ఫుటేజీ రిపోర్టు వచ్చాక ఇతరుల పాత్ర ఉంటే ఆ దిశగా దర్యాప్తు చేస్తామని చెప్పారు. ఈ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

భారత ప్రభుత్వం
కేంద్ర పర్యావరణం, అడవులు & వాతారణ మార్పుల శాఖ
ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్, విజయవాడ
గ్రీన్‌హౌస్ కాంప్లెక్స్, గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ - 520010
ఆంధ్రప్రదేశ్. ఇమెయిల్ : iro.vijayawada-mefcc@gov.in

F.No. 10-49/2018-IA.III
తేది. 21 డిసెంబరు, 2022

విషయం : డిజైన్ Ch. చిత్తూరు నుండి తచ్చూరు వరకు 6-లేన్ హైవేకి పర్యావరణ క్లియరెన్స్ (EC) మంజూరు. 0+000 నుండి Ch. EIA నోటిఫికేషన్ 2006 నిబంధన ప్రకారం భారతమాల పరియోజన కింద ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాల్లో కొత్తగా ప్రకటించిన జాతీయ రహదారి NH - 716B యొక్క 126+550.
తేది.21.12.2022న సబ్జెక్ట్ ప్రాజెక్ట్‌కు పర్యావరణ క్లియరెన్స్ (EC) మంజూరు చేయబడిందని తెలియజేయడం. అదే వివరాలు:
ప్రతిపాదన సంఖ్య: IA/AP/MIS/75727/2018.
EC గుర్తింపు సంఖ్య : EC22A034AP110261.
మరిన్ని వివరాల కోసం సందర్శించండి: www.environmentalclerance.nic.in

ప్రాజెక్టు డైరెక్టర్,
NHAI PIU - చిత్తూరు

భారత ప్రభుత్వం
కేంద్ర పర్యావరణం, అడవులు & వాతారణ మార్పుల శాఖ
ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్, విజయవాడ
గ్రీన్‌హౌస్ కాంప్లెక్స్, గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ - 520010
ఆంధ్రప్రదేశ్. ఇమెయిల్ : iro.vijayawada-mefcc@gov.in

F.No. 4-TNC099/2022-CHN/1382
తేది. 21 డిసెంబరు, 2022

విషయం : చిత్తూరు నుండి తచ్చూరు రహదారి (NH-716B) వరకు ఆరు లేన్ల హైవేల నిర్మాణం కొరకు తిరువళ్లూరు అటవీ డివిజన్‌లోని 14.029 హెక్టార్ల అటవీ భూమిని మళ్లించడం కోసం పర్యావరణ క్లియరెన్స్ (FC) స్టేజ్-1 మంజూరు చేయడం 3.4186 హెక్టార్ల విస్తీర్ణంలో తిరుమలరాజుపేట అటవీప్రాంతంలో ఉంది. ప్రాజెక్ట్ డైరెక్టర్, NHAI, PIU, చిత్తూరుకు అనుకూలంగా తిరువళ్లూరు జిల్లా నెడియం Rf's యొక్క హెక్టార్ల అటవీ ప్రాంతం.
ఫారెస్ట్ క్లియరెన్స్ (FC) స్టేజ్-1 సబ్జెక్ట్ ప్రాజెక్ట్‌కు 21.12.2022న మంజూరు చేయబడిందని తెలియజేయడం. అదే వివరాలు:
ప్రతిపాదన సంఖ్య : FP/TN/ROAD/53276/2020.
మరిన్ని వివరాల కోసం సందర్శించండి: www.forestclearance.nic.in / www.parivesh.nic.in

ప్రాజెక్టు డైరెక్టర్,
NHAI PIU - చిత్తూరు

చత్తీస్‌గఢ్ చర్చి ధ్వంసం కేసులో బిజెపి నేత సహా నలుగురి అరెస్ట్

న్యూఢిల్లీ : చర్చి ధ్వంసం కేసులో స్థానిక బిజెపి నేత సహా నలుగురిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 2వ తేదీన నారాయణ్‌పూర్ సిటీలోని పాఠశాల ఆవరణలోని చర్చిని ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. బలవంతపు మతమార్పిడులు జరుగుతున్నాయన్న ఆగ్రహంతో కొందరు విశ్వదీప్తి క్రిస్టియన్ పాఠశాల ఆవరణలోని చర్చిని ధ్వంసం చేశారు. ఆందోళనకారులను అడ్డుకునే సమయంలో ఓ సీనియర్ పోలీస్ అధికారికి తీవ్రగాయాలు కాగా, మరో ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి చర్చి ధ్వంసం, పోలీస్ అధికారులపై దాడి, అల్లర్ల సెక్షన్‌ల మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని చెప్పారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నారాయణ్‌పూర్‌లో భద్రతా బలగాలను మోహరించామని జిల్లా అధికారి తెలిపారు.

మార్చిలో 'చలో అసెంబ్లీ'

(మొదటి పేజీ తరువాయి)

మహాసభ డిమాండ్ చేసింది. ధరలు తగ్గించాలని, నిత్యావసర సరుకులను చౌకధరల దుకాణాల ద్వారా సరఫరా చేయాలని, రైతాంగానికిచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేసింది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్‌లను, జాతీయ బీమా రంగాన్ని కాపాడుకోవాలని తీర్మానించింది. ప్రభుత్వరంగ బ్యాంకులను, రైల్వేలను ప్రయివేటీకరించొద్దని డిమాండ్ చేసింది. గ్రామ పంచాయతీ సిబ్బంది, స్కీమ్ వర్కర్లు, విఎలు, ఇంటిపనివారలు, శ్రామిక మహిళల సమస్యలు పరిష్కరించాలని మహాసభ డిమాండ్ చేసింది. ప్రయివేటు విద్యాసంస్థల్లో పనిచేస్తోన్న బోధన, బోధనేతర సిబ్బందికి కనీస వేతనాలు అమలు చేయాలని, టిటిడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ రంగంలోనే మందుల కంపెనీలను పునరుద్ధరించి ప్రజల ఆరోగ్యం కోసం జిడిపిలో ఐదు శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేసింది. ఉపాధి హామీకి బడ్జెట్‌లో నిధులు పెంచి పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేయాలని, సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనాలు అమలు చేసి రక్షణ కల్పించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరింది. సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. వలంటీర్లకు కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వాలని కోరింది.

KAKINADA MUNICIPAL CORPORATION
'e' PROCUREMENT NOTIFICATION

Roc No. E.5932/2022/E2, **Dated: 03-01-2023**

Tenders invited through ap e procurement platform for 31 works with an estimated contract value of **Rs. 14,22,74,232/-** from the eligible contractors in the following manner.

Three Works for an amount of Rs. 7,78,237/-
Last date and time for downloading bid documents : 09-01-2023 upto 10-00 AM
Last date and time for submission of bids : 09-01-2023 upto 10-30 AM

Thirteen Works for an amount of Rs. 3,47,05,307/-
Last date and time for downloading bid documents : 12-01-2023 upto 10-00 AM
Last date and time for submission of bids : 12-01-2023 upto 10-30 AM

Fifteen Works for an amount of Rs. 1,06,84,316/-
Last date and time for downloading bid documents : 27-01-2023 upto 10-00 AM
Last date and time for submission of bids : 27-01-2023 upto 10-30 AM

Tender Inviting Authority : **Commissioner, Municipal Corporation, Kakinada**
Mail: kkd_mplcorp@yahoo.com Call Centre Phone: 0884-2357722
Further details can be seen at 'e' procurement market place @ www.apeprocurement.gov.in

Sd/- **K.RAMESH**
Commissioner,
Municipal Corporation, Kakinada

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
నమోదిత కార్యాలయం: IV/470A(పాతది)W/638A(కొత్తది) మణప్పురం హౌస్ వలపడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పోరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, 3వ అంతస్తు, యూనిట్ నం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబాయి 400093, మహారాష్ట్ర. ఫోన్ నం.022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా దిగువ రుణగ్రహీత/లు కంపెనీ నుండి వారి ద్వారా పొందిన అసలు మరియు రుణ సౌకర్యం యొక్క వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు మరియు రుణాలను నాన్-ఫర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించడమైనది. వారిచే కంపెనీకి తెలిపిన చివరి చిరునామాలకు సెక్షన్ 13 (2) ఆఫ్ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 క్రింద వారికి తేదిన నోటీసు జారీ చేయబడింది, దిగువ లెక్కించిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం అదనంగా, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా సదరు రుణగ్రహీతలకు తెలియజేయబడుతుంది.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుని పేరు/లోను ఖాతా నంబర్/శాఖ	సృష్టింబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది & మొత్తం బకాయిలు
1	మెట్ట జగన్మోహనరావు, మెట్ట స్రవంతి, తోకల పాపారావు MO90LALONS000005011138/ విజయవాడ.	డో.నం.1-128/2, సర్వే నం.75, మూల్యాంకనం నం.113, వి స్క్వేర్ రెస్టారెంట్ వద్ద, చెరువు బజార్, అమరావతి రోడ్డు, మల్కాపురం గ్రామం, తుళ్లూరు మండలం, పి.ఓ ఎపిఎస్‌పి కాలనీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్-522503.	15-12-2022	19-12-2022 & Rs.1008576/-

పై రుణగ్రహీత/లు సలహా ఏమనగా నోటీసు U/s. 13(2) జారీచేసిన తేది నుండి 60 రోజులలోగా మొత్తం బకాయిలు చెల్లించవలెను, విఫలమైనయెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న తేదిన నోటీసు U/s. 13(2) యొక్క జారీ తేది నుండి 60 రోజులు దాటిన తరువాత తదుపరి చర్యలు తీసుకొనబడును.

తేది: 05.01.2023,
ప్రదేశం: విజయవాడ (ఆంధ్రప్రదేశ్)

సం/- అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

POONAWALLA FINCORP
పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్
(గతంలో మాగ్మా ఫిన్‌కార్ప్ లిమిటెడ్)
రిజిస్టర్డ్ ఆఫీస్: 201 మరియు 202, 2వ అంతస్తు, ఎపి81, కోరెగావ్ పార్క్ ఎనెక్స్, ముంధ్వా, పూణె-411 036, మహారాష్ట్ర

SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

ఈ క్రింద ప్రస్తావించిన రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారులైన మీరు మీ యొక్క స్థిరాస్తి తాకట్టు పెట్టడం ద్వారా ఆస్తి సౌకర్యం(లు) పై పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) "యమ్ హెచ్ ఎఫ్ ఎల్" నుంచి హోమ్‌లోన్/లోన్స్ వినియోగించుకున్నారు. వీటిని తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు కావున మీ యొక్క లోన్/లు నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించడమైనది. మొత్తం బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 యొక్క విభాగము 13(2) క్రింద దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత/ హామీదారులు యొక్క చివరిగా తెలిసిన చిరునామాకు డిమాండ్ నోటీసు జారీ చేయగా అవి అందజేయబడక తిరిగి వచ్చినందున ప్రత్యామ్నాయ మార్గంగా ఇందులో ఉన్న అంశాలను సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3(1) తో చదివే చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం ప్రచురించవలసి వచ్చినది. రుణగ్రహాత, సహ-రుణగ్రహీత, హామీదారులు సెక్యూరిటీలు, బకాయి మొత్తం, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండు నోటీసు తేదీ, అందులో పేర్కొన్న మొత్తం యొక్క వివరాలు ఈ క్రింది వివరించబడ్డాయి.

రుణగ్రహాత, సహ-రుణగ్రహీత, హామీదారు పేర్లు మరియు లోను మొత్తం	సెక్యూర్డ్ అసెట్ యొక్క వివరాలు	డిమాండు నోటీసు తేది	బకాయి మొత్తం రూ.లో
1. వురిబిండి శ్రీనివాసరావు, రమా వురిబిండి లోన్ మొత్తం: **రూ.21,00,000.00/-** లోన్ నెం. HL/0219/H/14/000017	గుంటూరు జిల్లా, తాడికొండ ఉపజిల్లా, లామ్ గ్రామ్ పంచాయతి ఏరియా, లామ్ గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఎస్.నంబర్లు. 268 మరియు 301, సబ్ డివిజన్ ప్రకారం లామ్ డో.నంబర్లు. 268/4ఎ, 4బి, 301/2ఎ, 2బి, 2సి, కవర్‌చేయబడిన పరిధిలో ఎసి. 10-00 సెంట్లు మరియు అదే అవిభక్త అందులో ఇంటి ప్లాట్లు విజిటిఎమ్ ఉడా ప్రకారం, బేరింగ్ ఎల్.పి.నం.01/2010/ జిఎన్‌టి, లే అవుట్ ప్రకారం బేరింగ్ ప్లాట్ నం.26, కవర్‌చేయబడిన పరిధిలో 267 చ.గజాలు. ఖాళీ సైట్ ఉన్న హద్దులు: తూర్పు: ప్లాట్ బేరింగ్ నం.49: 40 అడుగులు., దక్షిణం: ప్లాట్ బేరింగ్ నం.27: 60 అడుగులు., పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు: 40 అడుగులు., ఉత్తరం: ప్లాట్ బేరింగ్ నం.25: 60 అడుగులు.	26.11.2022	**రూ. 19,96,707.00/-** (పంతొమ్మిది లక్షల తొంభై ఆరు వేల ఏడు వందల ఏడు రూపాయలు మాత్రమే) తిరిగి చెల్లించే వరకు తదుపరి వడ్డీ @15.80 శాతం పి.ఎతో పొందడం.

ఈ నోటీసు తేదీ నుంచి పైన ప్రస్తావించినట్లుగా డిమాండు చేసిన మొత్తం బకాయిలను భవిష్యత్తు వడ్డీతో పాటుగా 60 రోజులలోగా చెల్లించవలసినదిగా రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారులైన మీకు సమాచారం ఇవ్వడమైనది. విఫలమైన పక్షంలో దిగువ సంతకందారు చట్టం ప్రకారము పైన ప్రస్తావించిన సెక్యూరిటీ/లను స్వాధీనము చేసుకొనుటకు చర్యలు తీసుకుంటారని తెలియజేయడమైనది. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న సెక్యూరిటీలను మా అనుమతి లేకుండా విక్రయం లేదా లీజు ఇతర మార్గాల ద్వారా బదాలీ చేయకుండా మీరు నిరోధించబడినారని దయచేసి గమనించగలరు.

ప్రదేశం : గుంటూరు, (ఎ.పి.)
తేది: 05.01.2023.

పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ తరపున
(గతంలో మాగ్మా ఫిన్‌కార్ప్ లిమిటెడ్)
అధీకృత అధికారి

ICICI Home Finance
కార్పోరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.

(రూల్ 8(6)కు నిబంధన చూచుట)
స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/హామీదారులు/ చట్టబద్ధ వారసులు. లోను ఖాతా నం.	తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు, ఏవైనా	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర / బయానా మొత్తం	ఆస్థి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	కొల్లూరు పద్మావతి (రుణగ్రహీత), కొల్లూరు పవన్ కుమార్ (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం.: NHVJW00001275104	ఫ్లాట్ నం.01, 2వ అంతస్తు, "సూర్య ఎస్టేట్స్ కాంప్లెక్స్", టి.ఎస్.నం.304, డో.నం.5-87-96, పాత వార్డు నం.02, కొత్త వార్డు నం.03, బ్లాక్ నం.01, మూల్యాంకనం నం.04710, ఎస్.సి. నం.90961, లక్ష్మీపురం మెయిన్ రోడ్డు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్.	Rs. 1,01,25,733/- 31st December, 2022	Rs. 65,12,400/- / Rs. 6,51,240/-	January 17, 2023 11:00 AM- 03:00 PM	January 20, 2023 02:00 PM- 03:00 PM

మా వేలం ఏజెన్సీ ఆక్షన్ టైగర్ వెబ్‌సైట్ (URL Link-https://BestauctionDeal.com) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 19 జనవరి, 2023న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.
కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002 లేదా 19 జనవరి, 2023న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు టెండర్ డాక్యుమెంట్ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002 లేదా 19 జనవరి, 2023న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి గుంటూరు వద్ద చెల్లించాలి.
తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.
అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, https://www.icicihfc.com/ దయచేసి చూడండి..

తేది: 05 జనవరి, 2023,
ప్రదేశం: గుంటూరు.

అధీకృత అధికారి,
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

బహిరంగ ప్రకటన - ఆస్తుల వేలం మరియు అమ్మకం
ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం.

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) & 9కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినవి, షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క నియమాల క్రింద రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాతో రిజిస్టరైన ఒక అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ, **అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ఇండియా లిమిటెడ్ (ఆర్సిల్)** యొక్క అధీకృత అధికారిచేత **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకోబడినది.** సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఆర్థిక ఆస్తులను బ్యాంకులు/ఆర్థిక సంస్థల నుండి ఆర్సిల్ సేకరించింది. ఆస్తులను "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన దిగువ పేర్కొన్న షెడ్యూలు ప్రకారం ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం విక్రయించబడుతుంది.

క్ర. సం.	ఒరిజినల్ రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారుల పేరు	ట్రస్ట్ పేరు	ఆస్తి సైజు	పూర్తి బకాయి రూ.లలో	ధరావత్తు (ఇఎండి) రూ.లలో	రిజర్వు ధర రూ.లలో	పరిశీలన తేది	వేలం తేది & సమయం	స్వాధీనతా విధానం
1	మెసర్స్ కేశవ ఎంటర్‌ప్రైజెస్/ శ్రీ కెశవ నారాయణ వీరపనేని/ శ్రీమతి వీరపునేని సునీత/ శ్రీమతి విరిగినేని రమణమ్మ	Arcil-SBPS-006-VII Trust	విస్తీర్ణం 2172 Sq.Yds (Regd. Doct. No. 7359/2006)	02.01.2023 నాటికి 3,05,31,243/-	8,50,000/-	85,00,000/-	09.02.2023న ఉ॥ 11.00గం.ల నుండి సా॥ 4.00గం.ల మధ్య	15-02-2023 at 2.00 PM	లాంఛన ప్రాయం

ఆస్తి వివరణ/షెడ్యూలు: ఎ) గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-డిస్ట్రిక్ట్, పెదకాకాని గ్రామం, పంచాయతి ఏరియా, పెదకాకాని గ్రామంలో 1201. 3/9చ.గ.ల విస్తీర్ణపు ఖాళీ సైటులో ప్లాను ప్రకారం ప్లాట్ నం.లు580, 581, 582, 583, 584, 585గా పూర్తి విస్తీర్ణం ఎక.23.14సెంట్లు, విస్తీర్ణం ఎక.3.59సెంట్లలో డాక్యుమెంట్ నం.964 లో విస్తీర్ణం ఎక.10.22సెంట్లు, డాక్యుమెంట్ నం. 965లో విస్తీర్ణం ఎక.12.92 సెంట్లు. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం.588, 589, 590, 591, 592, 593 యొక్క సైటు-204', **దక్షిణం:** ప్లాట్ నం.579 యొక్క సైటు-53', **పడమర:** 33అ.ల వెడల్పు రోడ్డు-204', **ఉత్తరం:** ప్లాట్ నం.586 యొక్క సైటు-53'. (ఈ పై సరిహద్దుల్లో విస్తీర్ణం 1201.3/9చ.గ.ల ఖాళీ సైటు మాత్రమే).
బి) గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-డిస్ట్రిక్ట్, పెదకాకాని గ్రామం, పంచాయతి ఏరియా, పెదకాకాని గ్రామంలో 400. 4/9చ.గ.ల విస్తీర్ణపు ఖాళీ సైటులో ప్లాట్ నం.లు589, 590 ప్లాను ప్రకారం పూర్తి విస్తీర్ణం ఎక.23.14సెంట్లు, విస్తీర్ణం ఎక.3.59సెంట్లలో డాక్యుమెంట్ నం.964 లో విస్తీర్ణం ఎక.10.22సెంట్లు, డాక్యుమెంట్ నం. 965లో విస్తీర్ణం ఎక.12.92 సెంట్లు. **సరిహద్దులు: తూర్పు:** 33అ.ల వెడల్పు రోడ్డు-68', **దక్షిణం:** ప్లాట్ నం.588 యొక్క సైటు-53', **పడమర:** ప్లాట్ నం.లు 581, 582 యొక్క సైటు-68', **ఉత్తరం:** ప్లాట్ నం.591 యొక్క సైటు-53'. (ఈ పై సరిహద్దుల్లో విస్తీర్ణం 400.4/9చ.గ.ల ఖాళీ సైటు మాత్రమే).
సి) గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-డిస్ట్రిక్ట్, పెదకాకాని గ్రామం, పంచాయతి ఏరియా, పెదకాకాని గ్రామంలో 571. 2/9చ.గ.ల విస్తీర్ణపు ఖాళీ సైటులో ప్లాను ప్రకారం ప్లాట్ నం.లు592, 593, 594గా పూర్తి విస్తీర్ణం ఎక.23.14సెంట్లు, విస్తీర్ణం ఎక.3.59సెంట్లలో డాక్యుమెంట్ నం.964 లో విస్తీర్ణం ఎక.10.22సెంట్లు, డాక్యుమెంట్ నం. 965లో విస్తీర్ణం ఎక.12.92 సెంట్లు. **సరిహద్దులు: తూర్పు:** 33అ.ల వెడల్పు రోడ్డు-97', **దక్షిణం:** ప్లాట్ నం.591 యొక్క సైటు-53', **పడమర:** ప్లాట్ నం.లు584, 585, 586-97', **ఉత్తరం:** ఇతరులకు చెందిన సైటు. (ఈ పై సరిహద్దుల్లో విస్తీర్ణం 571.2/9చ.గ.ల ఖాళీ సైటు మాత్రమే).

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం

1	వేలం తేది	ఇందు పై సిఫారసుచేసినట్లుగా	6	ధరావత్తుతో కలిపి అన్ని చెల్లింపులు ఆర్‌టిజిఎస్/ ఎన్ఇఎఫ్‌టీ ద్వారా ఆన్‌లైన్/ ఎలక్ట్రానిక్ విధానం రూపేనా మాత్రమే చెల్లించవలెను: గమనిక: నగదు, చెక్కు లేదా డిడి ఆమోదించబడవు.	అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ ఖాతా నం.02912320000561, బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు లిమిటెడ్, ఐఎఫ్ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0000291, బ్యాంకు బ్రాంచి చిరునామా: గ్రౌండ్ ఫ్లోర్, ఎక్స్‌ప్రెస్ టవర్, ల్యాండ్ మార్క్- ఏయిర్ ఇండియా బిల్డింగ్ ప్రక్కన, నారిమన్ పాయింట్, ముంబయి-400021, మహారాష్ట్ర.
2	బిడ్స్ దాఖలుచేయు ప్రదేశం మరియు వేలం ప్రదేశం	ఫ్లాట్ నం.207, 2వ అంతస్తు, భువన టవర్స్, సిఎంఆర్ ఎక్సూసివ్ పైన, ఎస్.డి.రోడ్డు, ప్యాట్నీ, సికింద్రాబాద్-500003.			
	కోవిడ్ పరిస్థితి పై ఆధారపని బిడ్స్‌ను ఆన్‌లైన్/ స్వయంగా కాని బ్రాంచిలో దాఖలుచేయుట: meraj.sayed@arcil.co.in, kamal.mishra@arcil.co.in, ramesh.viswanand@arcil.co.in				
3	వేలం కొరకు వెబ్‌సైట్	www.arcil.co.in			
4	సంప్రదించాల్సిన వ్యక్తులు వారి ఫోన్‌నంబర్లతో	మెరాజ్ సయ్యద్ / కమల్ మిశ్ర / రమేశ్ వి. 9820485425 / 9819820760 / 9160599339	7	పరిశీలన సమయం	ఉ॥ 11.00గం.ల నుండి సా॥ 4.00గం.ల మధ్య గమనిక: కోవిడ్-19 సందర్భం దృష్ట్యా తేది & సమయం మారవచ్చును.
5	ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేది	వేలంకు 1 రోజు ముందు			

ఇందు పై పేర్కొన్న వెబ్‌సైట్ చిరునామా పై ఆఫర్/టెండరు పత్రంతోపాటు ఏదైతే లభించు నిర్ణీత ఫార్మేట్‌లో దరఖాస్తుచేయుట ద్వారా వేలంలో బిడ్డరుదారులు వారి అభిరుచి మేరకు వేలంలో ఆన్‌లైన్ పాల్గొను సదుపాయంను వినియోగించుకోవచ్చును. ఆన్‌లైన్ బిడ్డింగ్ ఇందు పై పేర్కొన్నట్లుగా మరియు టెండరు పత్రంలో కలిగియున్న నియమాలు& నిబంధనల ప్రాతిపదికన వెబ్-సైట్ పై పెట్టబడుతుంది. టెండరు పత్రం మరియు వేలం కొరకు వివరణాత్మక నియమాలు& నిబంధనలను మా వెబ్‌సైట్ **www.arcil.co.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. దానిని పై చూపినట్లుగా ఆర్సిల్ యొక్క సంబంధిత బ్రాంచి ఆఫీసు నుండి సేకరించవచ్చును. బిడ్ పత్రంలో చూపినట్లుగా నియమాలు& నిబంధనల ప్రాతిపదికన విక్రయించబడునని దయచేసి గమనించండి. అమ్మకం అనునది ఖచ్చితంగా ఈ ప్రకటనలో మరియు నిర్ణీత బిడ్/టెండరు పత్రంలో ఇన్‌కార్పొరేట్ నియమాలు& నిబంధనలు ప్రాతిపదికన ఉంటుంది. అధీకృత అధికారి ఏ కారణం చూపకుండానే ఏదేని/అన్ని బిడ్స్‌ను తిరస్కరించు అధికారాలు కలిగియుంటారు. ఈ ప్రకటనను ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)& 9 క్రింద 30 రోజుల ప్రకటనగా కూడా భావించవలెను.

తేది: 05.01.2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

Arcil Premier ARC
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, CIN-U6599MH2002PLC134884
రిజిస్టర్డు ఆఫీసు: ది రూబి, 10వ అంతస్తు, 29, సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028. టెలి: +91-2266581300, www.arcil.co.in
బ్రాంచి చిరునామా: ఫ్లాట్ నం.207, 2వ అంతస్తు, భువన టవర్స్, సిఎంఆర్ ఎక్స్‌క్యూసివ్ పైన, ఎస్.డి.రోడ్డు, ప్యాట్నీ, సికింద్రాబాద్-500003.

మీకోసం

రాగి సామగ్రి మీద నిమ్మరసం చల్లి, ఉప్పుతో రుద్దితే కొత్తవాటిలా మెరుస్తాయి.

జీవన సౌరభం

జీవితంలో ప్రతిరోజూ నిన్నటి కన్నా ఎక్కువ విషయాలు నేర్చుకుంటూ ఉండాలి.

శ్రమైక జీవన సౌందర్యం

శ్రమజీవుల
నెత్తుటి చెమటలు
ఆకాశపు హర్మ్యాలు
చారిత్రక కట్టడాలు

కార్మికుల
గుండె చప్పుడు
చరిత్ర పుస్తకాలు
చక్కని శిల్పాలు

స్వేదం చిందిస్తేనే
మనుగడ సాధ్యం
కార్మికుని పాదముద్రలు
నాగరికత ఆనవాలు

కష్టాన్ని నమ్ముకొని
జీవిస్తూ కార్మికులు
ఆకలి మంటలు
వారి నిరంతర పంటలు

పస్తులతో పోరాడుతూ
రెక్కల కష్టాన్ని నమ్ముకుని
అహర్నిశలు పోరాటం
సాగించే జీవులు కార్మికులు

శ్రమైక జీవనమే
వారి సౌందర్యం
అణువణువు
సమాజానికి అంకితం!

- మొర్రి గోపి
88968 82202



దారి చూపండి

చిన్నారులూ, బయట ఉన్న మొసలి తన గుడ్లు దగ్గరకు వెళ్లాలి. మరి దారి చూపరూ!

నేను గీసిన బొమ్మ

- కె. మణికంఠ,
7వ తరగతి,
ఎం.పి.యు.పి.ఎస్, సుతారపల్లి,
రామయంపేట, మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

వద్దనుకున్న సంగీతమే బోలెడు గుర్తింపు తెచ్చింది!

పశ్చిమ బెంగాల్లో బీర్‌భూమ్ జిల్లా, పరుల్డంగ గ్రామానికి చెందిన రీనా దాస్ సంగీత విద్వాంసుల కుటుంబానికి చెందినవారు. ఆమె తాతల కాలం నాటి నుంచి ఒక చేతిలో ఎక్తారా (ఒక తీగ వాయిద్యం), మరో భుజానికి ఒక తీగ వాయిద్యం తగిలించుకుని గానం చేస్తారు. భారతదేశం, బంగ్లాదేశ్ విడిపోయినప్పుడు అప్పటి పరిస్థితులు, దీనగాధలు, యుద్ధాలు వంటి ప్రకృతి వైపరీత్యాలపై పాటలు, పద్యాలు కట్టి ప్రజలకు వినిపించేవారు. ఇటువంటి వాతావరణంలో పెరిగిన రీనాదాస్‌కు ఆ సంగీతం పట్ల పెద్దగా ఆసక్తి కలగలేదు. దాన్నే నమ్ముకున్న తన తండ్రికి గౌరవం, ఆదాయం పెద్దగా ఉండేవి కావు. కుటుంబం గడవడం కష్టంగా ఉండేది. ఆర్థికంగా చాలా కష్టాలు అనుభవించారు. రీనాదాస్, ఆమె తమ్ముడు కడుపు మాడ్చుకుని పడుకున్న రోజులు చాలానే ఉన్నాయి. సంగీత వాయిద్యాలతో ఊరూరా తిరిగినా డబ్బులు వచ్చేవి కాదు. పేదరికం వల్ల ఆమె చదువు ముందుకు సాగలేదు. ఆరో తరగతిలో స్కూలు మాన్పించారు తల్లిదండ్రులు.

ఇంట్లో ఖాళీగా ఉన్నప్పుడు తండ్రి సంగీత పరికరాలతో చేసే సాధన వింటూ ఉండేది. అప్పుడప్పుడు ఏక్తారా పట్టుకుని తానూ గీతాలాపన చేస్తూ ఉండేది. ఇదే సంగీతంలో సూక్ష్మ నైపుణ్యాలను అర్థం చేసుకోవడంలో సహాయపడింది. తాత ఖుదీరామ్ దాస్, ముత్తాతలు ప్రసిద్ధ బౌల్ గాయకులని, రవీంద్రనాథ్ ఠాగూర్ సభల్లో గానం చేశారనిచతరచూ తండ్రి చెబుతూ ఉండేవాడు. ఆ సంగీతం వల్లే కుటుంబం ఆర్థికంగా కష్టాలు అనుభవించాల్సి

'బౌల్ సంగీతాన్ని నమ్ముకుంటే పేదరికంలో మగ్గిపోవడం జీవితానికి ఏమీ ఉండదు' అనుకొంది రీనా దాస్. కాని అదే ఇప్పుడు ఆమెకు అంతర్జాతీయ ప్రశంసలు తెచ్చిపెట్టింది. పేదరికం వల్ల ఆమె చదువుకోలేదు. అయినా దేశ విదేశాల్లో ప్రసిద్ధ బౌల్ సంగీత గాయకురాలిగా గుర్తింపు పొందింది. వద్దనుకున్న సంగీతమే ఆమెకు ఇప్పుడు ప్రత్యేక గుర్తింపు తెచ్చి పెట్టింది.

వస్తోందని, బాల్యం సంతోషంగా లేదని రీనా దాస్ అసహనం వ్యక్తం చేసేది. కానీ, తండ్రి ఆమెను బౌల్ గాయకుడి ఇచ్చి వివాహం చేశారు. తన జీవితం నాశనం అయిపోయిందని తండ్రిని తిట్టుకుంటూనే అత్తింటిలో అడుగుపెట్టింది రీనా.

భర్త ప్రోత్సాహంతో ...

భర్త దిబాకర్ దాస్ బౌల్ సంగీతం పట్ల ఆమెకు ఉన్న అపనమ్మకాన్ని ఒమ్ము చేస్తూ... ఏక్తారా వాయిద్యం, హార్మోనియం నేర్చుకోమని ప్రోత్సహించారు. ఆడవాళ్ల బౌల్ సంగీత వాయిద్యాలతో జనంలోకి వెళ్లినట్లు ఎక్కడా ఆమె చూడలేదు. వినలేదు కూడా. కుటుంబం గడవాలంటే తాను కూడా ప్రదర్శనలకు రావాలని భర్త కోరాడు. మొదట్లో ఆమె నిరాసక్తి చూపింది. భర్త ఎంతో చెప్పిచూడగా నేర్చుకోక తప్పలేదు.

మెల్లగా బౌల్ సంగీతం అంటే ఇష్టం ఏర్పడింది. సింగిల్ స్ట్రింగ్ డుగీ ఎక్తారాను ఉపయోగించి పాడటం సాధన చేశారు. కష్ట సమయాల్లో భర్తతో కలిసి ప్రదర్శన ఇవ్వటానికి వెళ్లారు. రీనాదాస్ స్టేజీ ఎక్కి సంగీతం వినిపించటాన్ని జనం వ్యతిరేకించారు. అవమానాలూ ఎదురయ్యాయి. అయినా ఆమె భర్త మద్దతుతో సంగీత ప్రయాణం సాగించారు. ప్రదర్శనలు ఇస్తూ- బౌల్ సంగీతంలో తత్వాలు పాడడం మొదలు పెట్టారు. పదాలు స్పష్టంగా ప్రతిధ్వనించినప్పుడే పాటను ప్రజలు మరింత మెరుగ్గా అర్థం చేసుకోగలరని ఆ దిశగా సాధన చేశారు. విభిన్న పాటలను వినడం, జనం ఆలోచనలు తెలుసుకోవడం ఆమె నిత్యకృత్యంగా ఉండేది. అదే ఆమె పరిధిని విస్తృతం చేయడంలో సహాయపడింది. ఆడవాళ్లు స్టేజీ ఎక్కి ప్రదర్శన ఇవ్వడాన్ని వింతగా చూసిన వారే ఆమె గానానికి బ్రహ్మరథం పట్టారు. దాంతో ప్రజలు వీరి రంగస్థల ప్రదర్శనలను ఇష్టపడ్డారు. కార్యక్రమాలకు వీరిని ఆహ్వానించడం, ప్రదర్శన ఇప్పించడం పెరిగింది. వెళ్లిన ప్రతిచోటా రీనాదాస్ తన ఇద్దరి పిల్లల్నీ చూసుకోవడం కష్టమయ్యేది. అయినా ప్రదర్శన సమయంలో నిబద్ధతతో సంగీతం వినిపిస్తూ, గానం చేసేవారు. ఆమె గానానికి, సంగీతానికి ముగ్ధులైన జనం అభిమానులుగా మారారు. ఈ సంగీతం పట్ల ఆసక్తి ఉన్న మహిళలకు శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. వారినీ తమతో పాటు ప్రదర్శనలకు తీసుకెళ్లారు. అక్కడ జీవన స్థితిగతులకు తగ్గట్టుగా గానం చేసి స్థానిక ప్రజలను మెప్పించారు.

విదేశాల్లో అభిమానులు

ఆమె జానపద సంగీతం ద్వారా సార్వత్రిక సౌభ్రాతృత్వం, ఐక్యత గురించి చేసిన కృషికి ప్రభుత్వం నుంచి ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. టెలివిజన్, రేడియోలో అనేక సార్లు ప్రదర్శనలిచ్చారు. దేశం నలుమూలల నుంచి మంచి స్పందన వచ్చింది. దాంతో ఢిల్లీ, ముంబై, చెన్నై, డామన్, డయ్యూ, గోవా, రాజస్థాన్, ఇతర రాష్ట్రాల్లోనూ ప్రదర్శన ఇచ్చారు. విదేశాల్లోనూ అవకాశాలు వచ్చాయి. స్వీడన్, ఉర్కుల్ట్ ఫెస్టివల్, ఫ్రాన్స్, బంగ్లాదేశ్‌లో ఆర్మర్ ఇండియా ఫెస్టివల్స్‌లో ఐదువేలకు పైగా ప్రదర్శన ఇచ్చారు. అభిమానులను ఉత్సాహపరిచేందుకు లాక్‌డౌన్ సమయంలోనూ ఆన్‌లైన్ ద్వారా తన గానాన్ని వినిపించారు. సంగీతం ద్వారా ప్రజలు కష్టాలను, అనిశ్చితిని వివరించగలమని నమ్మిన రీనాదాస్ ఇంటి ఆవరణలో పేద పిల్లలకు ఉచితంగా సంగీతం నేర్పిస్తున్నారు. ప్రాచుర్యంలో లేని బౌల్ సంగీత వారసత్వాన్ని కొనసాగిస్తూ కొడుకు, కూతురును శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దుతున్నారు.

రంగవల్లి

మా చిరునామా

రంగవల్లి
ప్రజాశక్తి దినపత్రిక , ప్రజాశక్తి భవనం
అరవింద హై స్కూలు దగ్గర,
అమరారెడ్డి కాలనీ, తాడేపల్లి - 522501,
గుంటూరు జిల్లా.
మెయిల్ ఐడీ :
jeevanapageps@gmail.com
వాట్సాప్ : 83329 25496

కె శర్వాణి,
6వ తరగతి,
అరవింద స్కూల్,
కుంచనపల్లి.

15 చుక్కలు 6 వచ్చే వరకు మధ్యచుక్క

దశాబ్దాలు గడిచినా దక్కని పరిహారం

- భోపాల్ గ్యాస్ విషాదంలో తేలని మృతుల సంఖ్య
- ఇదే అంశంపై 10న సుప్రీంకోర్టులో విచారణ

న్యూఢిల్లీ : పారిశ్రామిక ప్రమాదాలు మాట వినిపిస్తే ఒళ్లు గగుర్పాటుకు గురిచేసేలా స్మరణకు వచ్చేంది భోపాల్ గ్యాస్ దుర్ఘటన. దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక విపత్తు అది. 1984లో డిసెంబర్ 2, 3 తేదీల్లో రాత్రి పూట, యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుంచి 40 టన్నుల 'మిథైల్ ఐసోసైనేట్' గ్యాస్ లీక్ కావడంతో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. దశాబ్దాలు గడుస్తున్నా ఈ ఘోరకలిలో చనిపోయినవారికి, క్షతగాత్రులైనవారికీ నేటికీ న్యాయం దక్కడం లేదు. కనీసం ఈ ఘోర విపత్తులో ఎంతమంది చనిపోయారన్న సంఖ్య కూడా నిర్దిష్టంగా లేదు. నాటి దుర్ఘటనలో యూనియన్ కార్బైట్ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాలు తీవ్రమైన విష వాయువులతో నిండిపోయాయి. గ్యాస్ లీక్ తర్వాత ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున ఎక్కడి వారు అక్కడే కుప్ప కూలిపోయారు. ఈ ప్రమాదంలో 5,295 మంది వరకు మరణించి ఉంటారని అధికారిక గణాంకాల అంచనా. అయితే, ఈ దుర్ఘటన జరిగి 39 ఏళ్లు అయినప్పటికీ మరణాల సంఖ్య, బాధితుల విషయంలో నిర్దిష్టత కొరవడటంతో ఆందోళనలు చెలరేగుతూనే ఉన్నాయి. ఎంత మంది చనిపోయారు, ఎంత మంది దీని బారిన పడ్డారన్నది ఇంకా అస్పష్టంగానే ఉంది. ప్రమాద గణాంకాలపై అస్పష్టంగా ఉండటంతో భోపాల్ గ్యాస్ ఘటన బాధితుల తరపున పలు కార్మిక, ప్రజా సంఘాలు ఆందోళనలు చేపడుతున్నాయి. ఇదే అంశంపై సుప్రీంకోర్టులో ఈ నెల 10న విచారణ జరగనుంది. ప్రభుత్వం 1997లోనే మరణాల సంఖ్యను నమోదు చేయడం ఆపివేసిందని భోపాల్ గ్యాస్ పీడిత్ పెన్షన్ భోగి సంఘర్ష్ మోర్చా అధ్యక్షులు బాలకష్ణ నామ్‌దేవ్ చెప్పారు. సుప్రీంకోర్టులో ప్రభుత్వం సమర్పించిన గణాంకాలన్ని తప్పేనని ఆయన పేర్కొన్నారు. దీంతో మళ్లీ అన్ని సంఘాలు ఆందోళనకు దిగినట్టు తెలిపారు.

ఎంత మంది చనిపోయారు?

భోపాల్ గ్యాస్ లీక్ వల్ల వచ్చిన వ్యాధులతో

1997 నుంచి వేలాది మంది చనిపోయినట్టు అధికారిక రికార్డులు పేర్కొంటున్నాయి. వాస్తవానికి ఈ ప్రమాదంలో 25 వేల మంది వరకు చనిపోయి ఉంటారని అంచనా. ఒకవేళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రమాద మరణాల సంఖ్యను సవరించకపోతే, మళ్లీ ఉద్యమబాట పట్టాల్సివుంటుందని బాధిత పక్షాన నిలుస్తున్న పలు సంస్థలు హెచ్చరిస్తున్నాయి. మరణాల సంఖ్యను సవరించకపోతే, యూనియన్ కార్బైడ్, దాని యజమాన్య సంస్థ 'డౌ కెమికల్' తగిన పరిహారాలు ఇచ్చేందుకు నిరాకరించవచ్చు. బాధిత ప్రజలు దాఖలు చేసిన 'క్యూరేటివ్ పిటిషన్'పై త్వరలోనే సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది.

రూ.25 వేలే పరిహారం..

విషవాయువు లీక్ కారణంగా ప్రభావితమైన 9.3 శాతం మందికి కేవలం రూ.25 వేలు మాత్రమే పరిహారంగా అందినట్టు భోపాల్ గ్యాస్ పీడిత్ మహిళా స్టేషనరీ కర్మచారి సంఘానికి చెందిన మహిళ రషీదా బి పేర్కొన్నారు. ఈ సంస్థ సుదీర్ఘకాలంగా గ్యాస్ బాధితుల తరపున పోరాడుతోంది. తాను కూడా ఎంతోకాలంగా గ్యాస్ లీక్ ద్వారా వచ్చిన దీర్ఘకాలిక వ్యాధులను ఎదుర్కొంటున్నట్టు రషీదా చెప్పారు. ఇలాంటి సమస్యలను ఎదుర్కొనేవారిలో ప్రమాదంలో తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారు కూడా ఉన్నారు. ఆత్మీయులను కోల్పోయి..వారూ జబ్బుబారిన పడి నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు.

కోర్టును తప్పుదోవ పట్టించే యత్నం..

ప్రపంచంలోనే అత్యంత ఘోరమైన పారిశ్రామిక విపత్తుపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టునే తప్పుదోవ పట్టించేందుకు కుట్రలకు పాల్పడుతున్నారని గ్యాస్ బాధితుల కోసం పోరాడుతున్న భోపాల్ గ్రూప్ ఫర్ ఇన్ఫర్మేషన్ అండ్ యాక్షన్‌కు చెందిన రచనా ధింగ్రా విమర్శించారు. సుప్రీంకోర్టులో సమర్పించిన గణాంకాలు కనీసం ప్రభుత్వ రికార్డులతో సరిపోవడం లేదని ధింగ్రా అన్నారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం, భారత వైద్య పరిశోధన మండలి (ఐసిఎంఆర్) రిపోర్టులను ప్రస్తావించిన ధింగ్రా.. 2010లో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు ఈ గ్యాస్ ప్రమాద మరణాల సంఖ్య, బాధితుల డేటాలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ లేఖ రాసినట్టు ఆయన చెప్పారు. అందువల్ల గ్యాస్ బారినపడి చనిపోయిన వారందరినీ గుర్తించి ఒక్కొక్కరికి రూ.10 లక్షలు తగ్గకుండా పరిహారం ఇవ్వాలని, క్షతగాత్రులకు, గ్యాస్ వల్ల జబ్బుపడిన వారికి రూ.5 లక్షల చొప్పన పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దుర్ఘటనలో ఆప్తులను కోల్పోయి, అనారోగ్యానికి గురై అవస్థల పడుతున్న 15342 కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వాల చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గ్యాస్ ప్రభావితం వల్ల 95 శాతం మంది ప్రజలు క్యాన్సర్ బారిన పడ్డారని, 97 శాతం మందికి భయంకరమైన కిడ్నీ సమస్యలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ ఉందని, ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తే తమకు న్యాయం జరిగేవీలుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా కోర్టుకు సరైన వివరాలు సమర్పించి ప్రతి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని, లేదంటే ఉద్యమబాట తప్పదని హెచ్చరించారు.

(బిబిసి సౌజన్యం)

ఉగాదికి ఐదు లక్షల ఇళ్లు

- గృహ నిర్మాణశాఖ సమీక్షలో మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

"నవరత్నాలు -పేదలందరికీ ఇళ్లు" పథకంలో నిర్మిస్తున్న గృహాలు ఉగాదికి ఐదు లక్షల నిర్మాణాలు పూర్తి చేయాలని, అదే రోజు ఐదు లక్షల మంది లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. విజయవాడలోని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో బుధవారం గృహ నిర్మాణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్‌తో కలిసి 26 జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గృహ నిర్మాణాలు వేగవంతంగా లక్ష్య సాధనకు కృషి చేసిన ఉద్యోగులకు సిఎం పాల్గొనే సభలోనే అవార్డులతో సత్కరిస్తామన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాలను పూర్తి చేయడానికి ఇంజనీరింగ్‌అసిస్టెంట్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు నిరంతరం పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో గృహనిర్మాణ శాఖ ఎండి లక్ష్మీషా తదితరులు పాల్గొన్నారు.

అలహాబాద్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే

న్యూఢిల్లీ : ట్రిపుల్ టెస్ట్ పరిస్థితులు నెరవేరే వరకు ఉత్తర ప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒబిసి రిజర్వేషన్లను అమలు చేయరాదన్న అలహాబాద్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీం స్టే విధించింది. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల్లో రాజకీయ ప్రాతినిధ్యానికి కోటా అవసరమైన వెనుకబడిన వర్గాల గుర్తింపును మార్చి 31లోగా పూర్తి చేయాలని కూడా రాష్ట్ర కమిషన్‌ను సుప్రీం కోరింది. పట్టణ స్థానిక ప్రభుత్వ సంస్థల్లో రాజకీయ ప్రాతినిధ్యపు కోటాను సామాజిక, విద్యా, ఆర్థిక వెనుకబడిన వర్గాల్లో ఉన్నత విద్య, ప్రభుత్వ ఉపాధిలో రిజర్వేషన్లతో పోల్చవచ్చా లేదా అనే ప్రాథమిక ప్రశ్నను ఈ కేసు లేవనెత్తింది.

సిరీస్‌పై గురి

నేడు శ్రీలంకతో రెండో టి20
రాత్రి 7.00గం॥లనుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

పూణే: ముంబయి వేదికగా జరిగిన తొలి టి20లో రెండు పరుగుల తేడాతో గెలిచి ఊపిరి పీల్చుకున్న టీమిండియా జట్టు ఇక సిరీస్‌పై గురిపెట్టింది. అరంగేట్ర యువ పేసర్ శివమ్ మావి అద్భుత స్పెల్‌తో రాణించినా.. విజయానికి టీమిండియా చివరి బంతి వరకు వేచిచూడాల్సి వచ్చింది. సంజు శాంసన్ మోకాలి గాయంతో బాధపడుతుండడంతో అతడు ఈ టి20కి అందుబాటులో ఉండడం కష్టమే. లంకతో జరిగిన తొలి టి20లో సంజు 13వ ఓవర్‌లో బంతిని ఆపే క్రమంలో మోకాలికి గాయమైంది. దీంతో అతని స్థానంలో పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను బరిలోకి దిగే అవకాశముంది. మహారాష్ట్రలోని పూణే మైదానం పేసర్లకు స్వర్గధామం.

ఉమ్రాన్ బంతి వేగం టి20 రికార్డు పుటల్లో..

యువ పేసర్, జమ్ము కాశ్మీర్‌కు చెందిన 23ఏళ్ల ఉమ్రన్ మాలిక్ టి20ల్లో ఫాస్టెస్ట్ డెలివరీని విసిరి ఓ రికార్డు నెలకొల్పాడు. వాంఖడే స్టేడియంలో మంగళవారం శ్రీలంకతో జరిగిన తొలి టి20లో ఉమ్రాన్ మాలిక్ గంటకు 155కిలోమీటర్ల వేగంతో ఆ బంతిని విసిరాడు. టీమిండియా తరఫున ఇదే అత్యుత్తమ వేగవంతమైన బంతి. ఉమ్రాన్ 16.4 ఓవర్‌కు శనక.. చాహల్‌కి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఆ బంతి వేగం ఎంతంటే.. 155 కి.మీ. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత పేసర్లు విసిరిన అత్యంత వేగవంతమైన బంతి ఇదే. అంతకుముందు ఈ రికార్డు జస్ప్రీత్ బుమ్రా(153.36 కి.మీ) పేరిట ఉండేది. మహ్మద్ షమి (153.30కి.మీ.), నవదీప్ సైనీ (152.85 కి.మీ.) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో వేగవంతమైన బంతి పాకిస్తాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్(161.30కి.మీ.) రికార్డుగా ఉంది.

జట్లు (అంచనా)...

ఇండియా: హార్దిక్(కెప్టెన్), ఇషాన్(వికెట్ కీపర్లు), సూర్యకుమార్(వైస్ కెప్టెన్), శుభ్‌మన్, దీపక్ హుడా/సుందర్, చాహల్, అక్షర్, అర్ష్‌దీప్, హర్షల్, ఉమ్రన్, శివమ్ మావి.

శ్రీలంక: శనక(కెప్టెన్), నిస్సంక, కుశాల్ మెండీస్, రాజపక్సె, అసలంక, ధనుంజయ, హసరంగ(వైస్ కెప్టెన్), భండార, తీక్షణ, కరుణరత్నే, మధుశనక/రజిత.

లబూషేన్, ఖవాజా అర్ధసెంచరీలు

సిడ్నీ: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడో టెస్ట్‌లో ఆస్ట్రేలియా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో తొలిరోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు శుభారంభం లభించలేదు. రెండోటెస్ట్‌లో డబుల్ సెంచరీ హీరో డేవిడ్ వార్నర్(10) త్వరగా పెవీలియన్‌కు చేరాడు. ఆ తర్వాత ఖవాజా, లబూషేన్ కలిసి 2 వికెట్‌కు సెంచరీ (135పరుగులు) భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. నోర్జేకు రెండు వికెట్లు లభించాయి.

పంత్ ముంబయికు తరలింపు

న్యూఢిల్లీ: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి డెహ్రాడూన్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం ముంబయికి చేరాడు. అవసరమైతే ఇంగ్లండ్‌కు పంపించే యోచనలో ఉన్నట్లు బిసిసిఐ బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు రిషబ్ ఆరోగ్య పరిస్థితిపై ఢిల్లీ క్రికెట్ బోర్డు డైరెక్టర్ శ్యామ్ శర్మ వివరాలను వెల్లడించారు. "మెరుగైన వైద్యం కోసం నేడు ముంబయికి తరలించాం.. అక్కడ బిసిసిఐ వైద్య బృందం సమక్షంలో కుడికాలు లిగ్మెంట్‌కు శస్త్రచికత్స నిర్వహిస్తాం.. అవసరమైతే విదేశాలకు తరలిస్తాం" అని తెలిపారు.

ఆధిక్యత దిశగా ఆంధ్ర

హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్ 197ఆలౌట్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరంలోని చింతల వలస పివిజి రాజు క్రికెట్ మైదానంలో జరుగుతున్న రంజీట్రోఫీ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు పట్టు బిగిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ జట్టును 197పరుగులకే పరిమితం చేసిన ఆంధ్ర.. రెండో ఇన్నింగ్స్‌లో రెండోరోజు ఆట ముగిసే సమయానికి 3వికెట్ల నష్టానికి 230 పరుగులు చేసింది. ఓవర్‌నైట్ స్కోర్ మూడు వికెట్ల నష్టానికి 79పరుగులతో రెండోరోజు ఆటను కొనసాగించిన హైదరాబాద్‌ను ఆంధ్ర బౌలర్లు కట్టడి చేశారు. హైదరాబాద్ ఓ దశలో 131పరుగులకే 8వికెట్లు కోల్పోయింది. ఆ దశలో శశాంక్(47) రాణించడంతో 197పరుగులు చేయగల్గింది. కెవి శశికాంత్(3/40), సుదర్శన్(2/47), నితీశ్ కుమార్(4/64) బౌలింగ్‌లో మెరిసారు. దీంతో హైదరాబాద్‌కు 62పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. అనం తరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆంధ్ర ఓపెనర్ అభిషేక్ రెడ్డి త్వరగా పెవీలియన్‌కు చేరిపోయాడు. ఆ తర్వాత జ్ఞానేశ్వర్(72), కెప్టెన్ హనుమ విహారి(33) కలిసి 72పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. రెండోరోజు ఆట నిలిచే సమయానికి రికీ బుయ్(43), భరత్(70) క్రీజ్‌లో ఉన్నారు. ఆంధ్ర జట్టుకు ఇప్పటికే 168పరుగుల ఆధిక్యత లభించగా.. రక్షణ్‌కు మూడు వికెట్లు దక్కాయి.

జ్ఞానేశ్వర్(72 పరుగులు)

షకీల్ సెంచరీ

పాకిస్తాన్ 407/9

కరాచీ: రెండోటెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్ జట్టు బ్యాటర్స్ రాణించారు. షకీల్(124నాటౌట్) సెంచరీకి తోడు ఇమామ్(83), సర్ఫరాజ్(78) అర్ధసెంచరీలతో రాణించడంతో పాకిస్తాన్ జట్టు మూడోరోజు ఆట ముగిసే సమయానికి 9వికెట్లు నష్టపోయి 407పరుగులు చేసింది. అఘా సల్మాన్(41) కూడా ఫర్వాలేదనిపించాడు. టీ విరామం అనంతరం పాక్ జట్టు లోయర్ ఆర్డర్ బ్యాటర్స్ నిరాశపరిచారు. అజాజ్ పటేల్‌కు మూడు, ఇష్ సోఢీకి రెండు వికెట్లు దక్కాయి. తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ జట్టు 449పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68